17వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శుక్రవారం | 13 సెప్టెంబర్ 2024 | పేజీలు 12

### ఈ-పంట నమోదు ప్రక్రియ
# 15వ తేదీలోపు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం మేజర్ న్యూస్ :** ఈపంట నమోదు ప్రక్రియ సెప్టెంబరు 15వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి గురువారం సాయంత్రం ఈ పంట నమోదు, గృహ నిర్మాణం మరియు వ్యవసాయ అనుబంధ శాఖలైన అగ్రికల్చర్ హార్టికల్చర్, ఏపీఎంఐపి, తహసీల్దార్ లు, హౌసింగ్ అధికారులు, తదితరులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా నందు వందరోజుల కార్యాచరణ ప్రణాళిక సంబంధించి గృహ నిర్మాణంలో అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు గృహ నిర్మాణాలకు అనుమతులు లభించి గృహ నిర్మాణాలను

మిగతా 2లో

# అక్రమ ఎర్ర మట్టి
# దందా..!

టిడిపి ముసుగులో వైసిపి నాయకులు మట్టి మాఫియా

మండల కేంద్రం గుత్తి పరిసర ప్రాంతాలలో ఎర్ర మట్టి దందా అత్యంత చాకచక్యంగా అడ్డు అదుపు లేకుండా యథేచ్ఛగా సాగిపోతోంది. రెవెన్యూ అధికారుల కనుసన్నలలో యథేచ్ఛగా మట్టి మాఫియా కొనసాగుతోంది. టిడిపి ముసుగులో కొందరు వైఎస్సార్సీపీ నేతలు ఎర్రమట్టి దందాను కొనసాగిస్తున్నారు.




04

**రెవిన్యూ అధికారుల కనుసన్నల్లోనే అక్రమాలు**

**అనుమతులు లేకుండా వెంచర్లు**

**గుత్తి, మేజర్ న్యూస్ :**

రెవెన్యూ అధికారుల సహకారంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మూడు పూలు ఆరుకాయలుగా కొనసాగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం అధికార పార్టీ నేతలు పై స్థాయి అధికారులు వరద ముప్పు ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి పనులపై దృష్టి పెడుతున్న నేపథ్యంలో ఇదే అసరాగా తీసుకున్న అక్రమార్కులు అదను చూసుకొని గతంలో అధికారాన్ని అనుభవించిన ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ నాయకులు అధికార పార్టీ నాయకుల పేరు చెప్పుకొని ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న అనధికారిక వెంచర్లలో అక్రమ మట్టి దందా జోరుగా కొనసాగుతుంది. కొందరు వీర్వోఓలు, రెవెన్యూ అధికారుల అండదండలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా



### గృహ నిర్మాణ లక్ష్యాల పూర్తిపై
# దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పేద ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన 100 రోజుల ప్రణాళిక లక్ష్యాలను సాధించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ వందరోజుల లక్ష్య సాధనలపై గృహ నిర్మాణ శాఖ డైరెక్టర్ వెంకట నారయణ తో కలిసి ఈఈ, డిఇ లు, ఏఈలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఇళ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగ సిబ్బంది కూడా ఈ అంశంలో చొరవ చూపాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 72,353 ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా అందులో 22,756 పూర్తయ్యాయని, మిగిలిన గృహాలను వచ్చే ఏడాది మార్చినాటికి పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు గృహ నిర్మాణ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి

మిగతా 02



శ్రీవారి హుండీ ఆదాయం
# రూ.72.48 లక్షలు

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ హుండీని గురువారం ఆలయ కార్యనిర్వ హణ అధికారి వెండిదండి శ్రీనివా సరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు సిబ్బంది లెక్కింపు చేపట్టారు. 43 రోజులకు గాను రూ. 72,48, 024 లు నగదు, 24 గ్రాముల బంగారం, 807 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ అమెరికా డాలర్స్ 26, ఆదా యంగా వచ్చినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి రమేష్ బాబు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చలపతి, బ్యాంకు సిబ్బంది, ఆలయ అధికారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

04

### ఇషాన్ కిషన్
# సూపర్ సెంచరీ..

ఇండియా - సీ జట్టు భారీ స్కోర్ 375/5

**ఇండియా- బీ టీమ్‌తో మ్యాచ్..**

**ఇండియా- ఏ 288/8..**

**అర్ధ సెంచరీలతో రాణించిన సామ్స్ ములానీ, తనుష్..**

**ఇండియా- డీతో దులీప్ ట్రోఫీ మ్యాచ్**





**అనంతపురం విద్య మేజర్‌న్యూస్ :** దులీప్ ట్రోఫీలో భాగంగా ఇండియా-బీ టీమ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇండియా-సీ జట్టు క్రీడాకారుడు ఇషాన్ కిషన్ సెంచరీతో కదంతొక్కాడు. దీని ఫలితంగా ఇండియా- సీ జట్టు భారీ స్కోర్ దిశగా పయనిస్తోంది. మరో మ్యాచ్‌లో ఇండియా ఏ, డీ జట్లు పోటీ పడ్డాయి. ఇండియా ఏ జట్టులో సామ్స్ ములానీ, తనుష్‌లు అర్ధసెంచరీలు సాధించగా ఏ జట్టు గౌరవప్రదమైన స్కోర్ చేసింది. గురువారం అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఉన్న రెండు మైదానాల్లో రెండో రౌండ్ మ్యాచ్ ఇండియా-ఏ, డీ మధ్య,

ఇండియా బీ, సీ జట్ల మధ్య నాలుగు రోజుల క్రికెట్ మ్యాచ్ మొదలైయ్యాయి.

**ఇషాన్ కిషన్ మెరుపులు ఇండియా-సీ 375/5**

టాస్ నెగ్గిన ఇండియా బీ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత జట్టు వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ఇండియా బీతో జరిగిన మ్యాచ్‌లో మెరిశాడు. రెండో డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ 126 బంతుల్లో 14 ఫోర్లు, 3 భారీ సిక్సర్ల సహాయంతో 111 సెంచరీతో అదరగొట్టాడు. ఇతనికి తోడుగా బాబా ఇంద్రజిత్ 136 బంతుల్లో 9 బౌండరీల సహాయంతో 78 పరుగులు చేశాడు. రుతురాజ్ గైక్వాడ్ 46, సాయిసుదర్శన్ 43, రజత్ పటిదార్ 40 పరుగులు చేశారు. ఆటముగిసే సమయానికి ఇండియా సీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 79 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి



## 16న కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో ఓనం పండుగ వేడుకలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఒకటవ రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద శుద్ధ త్రయోదశి 16న సోమవారం ఓనం పండుగ సందర్భంగా ఉదయం 6 గంటల 30 నిమిషాలకు అయ్యప్ప స్వామి వారికి విశేషంగా సుగంధద్రవ్యాభిషేకం నానా మూలికలతో అభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సాకె రమేష్ బాబు తెలిపారు. కావున భక్తులు అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## గృహ నిర్మాణ లక్ష్యాల పూర్తిపై దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి

పనులను వేగవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడంలో, వారి అనుమానాలను నివృత్తి చేసి లబ్ధిదారులు సత్వరమే వారి ఇళ్లను పూర్తిచేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనపై దృష్టిని సారించి ఇదివరకే మంజూరు చేసిన పనులు పూర్తికి ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని గృహ నిర్మాణశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రహదారులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, పురపాలక శాఖ, విద్యుత్తు తదితర శాఖల అధికారులు కూడా గృహ నిర్మాణ పనులకు సంపూర్ణ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈనెల 20 నాటికి మొత్తం 3190 గృహాలను పూర్తి చేయాలని, అలాగే స్టేజ్ కన్వర్షన్ లో ఉన్న 25,441 గృహాలను 100% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో జరిగే పనులను సంబంధిత ఈఈ, డీఈ, ఏఈ లు పర్యవేక్షించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను 100% పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ధర్మవరం డిఈ శంకర్ లాల్ ,కదిరి డిఈ శ్రీనివాస్, పెనుగొండ డిఈ శివకుమార్ నాయక్, పుట్టపర్తి డిఈ రమణారెడ్డి ,ఏఈ లు పాల్గొన్నారు.

## పశువైద్యాధికారి క్షేత్ర స్థాయి పర్యటన



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో గురువారం నీలి నాలుక వ్యాధి టీకాలు 250 జీవాలకు వేయడం జరిగింది. మిగిలిన జీవాలకు శుక్రవారం టీకాలు వేస్తామని కనుక గొర్రెల కాపరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి రమేష్ సూచించారు. అబార్షన్లను నివారించే వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గుండ్లపల్లి గ్రామంలో ఎర్రి స్వామి అనే రైతుకు చెందిన గొర్రెల మంద యొక్క ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, ఈ మంద విరోచనాలతో బాధపడుతుందని గమనించి, పేడను సేకరించి వ్యాధి నిర్ధారణ నిమిత్తము కళ్యాణదుర్గము ప్రాంతీయ వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలకు పంపడం జరిగింది. అదేవిధంగా నరసాపురంలో నారాయణస్వామి అనే రైతుకు చెందిన 6పాడి గేదెలకు మరియు యలగల వంక గ్రామానికి చెందిన కరెప్ప అనే రైతుకు చెందిన 4 పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు చేయడం జరిగిందని డాక్టర్ రమేష్ తెలిపారు.

## సిపిఎం నేత సీతారాం ఏచూరి మృతి బాధాకరం

### ఏచూరి ఆశయ సాధనకు కృషి చేస్తాం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : సిపిఎం నేత పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి బాధాకరమని, ఆయన ఆకస్మిక మృతి భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటుగా సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్ తెలిపారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో దివంగత సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి కార్మిక, కర్షక, బడుగు, బలహీన వర్గాల బాగు కోసం ఎన్నో ఉద్యమాలు చేసినట్లు కొనియాడారు. ఆయన ఆశయ స్ఫూర్తిని కొనసాగిస్తామని మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళి, వీరాంజనేయులు, రవికుమార్, రామాంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు ప్రక్రియ 15వ తేదీలోపు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

నిర్మించుకొనుటకు ఆసక్తి చూపని, గృహ నిర్మాణాలను నిర్మించుకోలేని పక్షంలో వాటిని రద్దు చేయడం జరుగుతుందని సంబంధిత లబ్ధిదారులకు తహశీల్దార్ లు తెలియజేయాలని తెలిపారు. ఇంతవరకు మొదలుకాని గృహ నిర్మాణాలకు హౌసింగ్ వారి ద్వారా జాబితాను తయారు చేసుకుని వారితో వీఆర్వోల ద్వారా సంప్రదించి వారికి తెలియజేయాలని, అప్పటికే స్పందించని పక్షంలో నోటీసులు ఇవ్వాలని ఆర్డీవోలకు, తహశీల్దార్ లకు సూచించారు. జిల్లాలో ఈ పంట నమోదు ప్రక్రియ లో బ్రహ్మసముద్రం, నార్పల మండలాలు చాలా తక్కువ ఉందని, గడువు సెప్టెంబరు 15వ తేదీ లోపు పూర్తిచేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పంట నమోదు ప్రక్రియలో డి.హిరేహాల్ మడలం వారు అందరి కంటే తక్కువగా నమోదు చేశారని, రాయదుర్గం ఏడిఏ పరిధిలోని ఐదు మండలాలలో చాలా తక్కువగా నమోదయిందని, వేగవంతంగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. వజ్రకరూరు 100 శాతం నమోదు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, అలాగే విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు వీఆర్ఓ ఆథెంటి కేషన్ పర్సంటేజ్ లో కంబదురు చాలా వెనకబడి ఉందని, దీనిని పూర్తి చేయాలని, అలాగే ఈ కేవైసీ కూడా 100 శాతం పూర్తి చేయువిధంగా చూడాలని ఆర్డీవోలను, సంబంధిత అధికారులకు ఆదేశించారు. వజ్రకరూరు ఈ కేవైసీ చేయడంలో వెనుకబడి ఉందని, వాటిని పూర్తిచేయాలని మండల అగ్రికల్చర్ అధికారిని ఆదేశించారు. మండల అగ్రికల్చర్ అధికారి, ఆర్టికల్చర్ అధికారి, తహసీల్దార్, ఆర్టికల్చర్ అసిస్టెంట్ అందరూ కలిసి ఏ విధంగా పూర్తి చేయాలో చర్చించుకుని ప్రణాళికను ముందుకు సాగాలని తెలిపారు. మూడు రోజులు ప్రభుత్వ సెలవులు ఉన్నందున శుక్రవారం లోపల ఈ పంట నమోదు, ఈ కేవైసీ పనుల ప్రక్రియను పూర్తి చేయువిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ, వ్యవసాయ, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఏపీ ఎంఐపి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బెలుగుప్ప జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గురువారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట ప్రసాద్, ఉపాధ్యా య బృందం, మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని నిర్వహిం చారు మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి దాదాపుగా 160 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినది. మండల స్థాయిలో గేమ్స్ లో ఎంపిక కాబ డిన క్రీడాకారులు ఈ నెల 17వ తేదీన ఉరవకొండలో నిర్వహించు నియోజ కవర్గస్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుంది. ఎంపికైనటువంటి విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్, తిమ్మరాజు, రఘు, అనిత, హెడ్మాస్టర్లు శ్రీనివాసు లు, సంగప్ప, టీచర్ హరి మొదలగు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

### డివిజినల్ డెవలప్‌మెంట్ అధికారి వి. శంకర్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సచివాలయ సిబ్బంది నిర్ణీత సమయంలో విధులకు హాజరుకావాలని, సమయపాలన పాటించకపోతే సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వి. శంకర్ తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో డిడిఓ వి రవిశంకర్ ఉరవకొండ ఎంపీడీవో రామచంద్ర తో కలిసి పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. పౌర సేవలను ప్రజలకు సక్రమంగా అమలు చేయాలని సూచించారు. సచివాలయానికి వచ్చిన గ్రామస్తుల పట్ల సిబ్బంది బాధ్యతగా మెలగాలని, సకాలంలో వారికి సేవలు అందే విధంగా తమ వంతు కృషి చేయాలని తెలిపారు. హాజరు రిజిస్టర్, మూమెంట్ రికార్డుల్లో ఇలాంటి తేడాలు ఉండకూడదని, అందులో వివరాలు పక్కాగా నమోదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వసికేరి మహేష్, కె. మహబూబ్ బాషా, రాఘవేంద్ర, గౌతమి, రమణ కుమార్, శ్రీరాములు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.



## బెలుగుప్ప మండలంలో పౌష్టికాహార మాసోత్సవాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక అంగన్వాడి 4 లో మరియు బెలుగుప్పతాండలో పౌష్టికాహార మాసోత్సవాలు గురువారం నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ మాట్లాడుతూ మనకు అందుబాటులో లభించే తాజా ఆకుకూరలు, కాయగూరలు, పప్పు దినుసులు మాంసకృతులు లాంటివి ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. అవసరం మేరకు తగిన మోతాదులో పౌష్టికాహారం తీసుకోవాలని ఈ ఆహారం తీసుకోకుంటే పలు రకాల రుగ్మతలు వేధిస్తాయని సూచించారు. దీంతో కిశోర బాలికలు, గర్భిణీలకు, బాలింతలలో పౌష్టికాహార లోపాలు తలెత్తే ప్రమాదం ఉందని సూచించారు అలాగే అంగన్వాడి కేంద్రాలలో పంపిణీ చేసే బాలమృతం, పాలు, కోడిగుడ్లు అదనపు ఆహారంగా తీసుకుంటే మేలు అని, పౌష్టికాహారం తరచు ఆహారంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం మౌనిక, అంగన్వాడి టీచర్ చంద్రకళ, ఆయాలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకోసం విరాళాల సేకరణ

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు విరాళాలు సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి. గోవింద్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.మహేష్ ముఖ్య ఆహ్వానితులుగా వచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఎస్.ఎండి.గౌస్, మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏ.ఐ.టీ.యూసీ మండల కార్యదర్శి కె. ఈశ్వరయ్య, ఏ.ఐ.టీ.యూసీ సంయుక్త కార్యదర్శి బి.మల్లయ్య, ఏ.ఐ.ఎస్.ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు వి.వినోద్, ఏ.ఐ.ఎస్.ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.రోహిత్, బి.శివమణి, ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు ధనుంజయ, రాజేష్ సిపిఐ నాయకులు పుల్లయ్య, ప్రసాద్, మునిస్వామి, గురుస్వామి, పృధ్వి రమేష్, నావి, రమేష్, మూర్తి నరసయ్య, చిన్న, వాసు, ఎన్.కొట్టాల నాయకులు గద్దం భాష తదితర నాయకులు పాల్గొన్నారు.



# వయసును బట్టి పౌష్టికాహారం తీసుకోవాలి

## వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ మాసోత్సవ ర్యాలీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పౌష్టికాహారాన్ని వయసును బట్టి అవసరమైనంత తీసుకోవాలని, లేదంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి తెలిపారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణి, బాలింతలు, కిశోర బాలికలకు సమతుల ఆహారంపై అవగాహన కల్పించారు. డాక్టర్ తేజస్వి మాట్లాడుతూ నిత్యం పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే రోగాల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని తెలిపారు. మనం తీసుకునే ఆహారంలో తాజా ఆకుకూరలు, కూరగాయలు, పళ్ళు, గుడ్డు, మాంసకృతులు కలిగి ఉండే విధంగా చూసుకోవాలన్నారు. తగిన ఆహారాన్ని తీసుకోకపోతే గర్భిణీ కాదు, బిడ్డకూ ప్రమాదమే అని తక్కువ బరువుతో



పుట్టడం, రక్తహీనత లోపించడం లాంటివి చోటు చేసుకుంటాయని గుర్తు చేశారు. పసి పిల్లలకు ఆరు మాసాల వరకు తల్లిపాలు సరిపోతాయని, అనంతరం అదనపు ఆహారం ఇవ్వాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే రేషన్ కిట్టును సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసుకోవడం చట్టవిరుద్ధమని, బ్రూణ హత్యలకు పాల్పడితే గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారం జరిమానా, జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, మహిళా పోలీస్ పార్వతి, ఎం ఎల్ హెచ్ పి సుధా మాధురి, నిర్మల, ఏఎన్ఎం వరలక్ష్మి, అంగన్వాడి సిబ్బంది, బాలింతలు పాల్గొన్నారు.

# కార్డుదారులకు సక్రమంగా సరుకులు పంపిణీ చేయకుంటే క్రిమినల్ చర్యలు తప్పవు

## నెంబర్ 19 చౌక ధాన్యపు దుకాణంపై కేసు నమోదు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా రేషన్ డీలర్లు తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం సరఫరా చేసే చౌక బియ్యంతో పాటు ఇతరత్రా సరుకులు సక్రమంగా బాధ్యతతో పంపిణీ చేయాలని, పంపిణీలో తేడాలు వచ్చినట్లు ఫిర్యాదులు అందితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు నమోదు చేస్తామని ఉరవకొండ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా తెలిపారు. గురువారం తహశీల్దార్ ఎస్. మహబూబ్ బాషా రెవెన్యూ సిబ్బందితో కలిసి పట్టణానికి చెందిన పచ్చి అరుణ భర్త పచ్చి రవిశంకర్ నెంబర్ 19 చౌక ధాన్యపు డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో 27.59 క్వింటాళ్ల చౌక బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. తేడా నిల్వలను రికవరీ చేసేందుకు చౌక ధరల దుకాణం పై 6ఏ కేసు నమోదు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. నిత్యావసరాలు పంపిణీ విషయంలో ప్రతి డీలర్ తో పాటు ఎండియు వాహనదారుడు బాధ్యతగా నడుచుకోవాలని, నిరుపేదలకు సరుకులు పంపిణీ చేయకుండా పక్కదారి పట్టిస్తే అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, చట్టపరంగా క్రిమినల్ చర్యలు నమోదు చేస్తామని తహశీల్దార్ ఎస్ మహబూబ్ బాషా హెచ్చరించారు.




# విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ యందు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అధికారి రామచంద్ర అవగాహన కల్పించారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం కనుబొమ్మలు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్ళు కాలు వేళ్ళు వంకర తిరిగి అంగవైకల్యం రావడము ఇలాంటి లక్షణాలుంటే మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రామచంద్ర, సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఏఎన్ఎం మరియమ్మ, ఎంఎల్హెచ్పి సబిహా, ఆశా కార్యకర్తలు, ప్రధానోపాధ్యాయులు నాగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన

## సోమల ప్రకాష్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షురాలు ఆదేశాల మేరకు మండలంలో పార్టీ సభ్యత్వ నమోదును చేపట్టగా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని గురువారం బిజెపి మండల అధ్యక్షులు సోమల ప్రకాష్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షే మం, అన్ని రంగాల సమగ్ర అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు, ఆత్మని కార్యక్రమాలు, అవి నీతి అక్రమాల లేని పారదర్శక పాలన, ప్రపంచ స్థాయిలో దేశానికి గుర్తింపు సాధించడం, ఆర్థిక శక్తిగా భారత్ ను నిల పడం, క్లిష్ట సమస్య లను పరిష్కారానికి నిబద్ధతతో పనిచే యడం తదితర కార ణాల వలన ప్రజలలో బిజెపి పార్టీపై నమ్మకం పెరిగిందన్నారు. జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలో చేపట్టిన పార్టీ సభ్యత్వ కార్యక్రమం ప్రజల స్పందనతో కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నాగ భూషణ, వెంకటేష్, కిషోర్ నాయక్, నారా యణ, సంజీవరెడ్డి, అనీఫ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంకర్లతో తాగునీటి సరఫరా




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందని తెదేపా సీనియర్ నాయకులు నెట్టెం రాంబాబు అన్నారు. గురువారం ఆయన మండలంలోని చిన్న ముష్టూర్ గ్రామంలో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయించారు. గ్రామంలో ప్రజలు నీటి సమస్యతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దీంతో గ్రామంలో నీటి ఎద్దడి పరిష్కారానికి తన సొంత ఖర్చులు వెచ్చించి నీటి సరఫరాకు ముందుకొచ్చినట్లు చెప్పారు. గ్రామంలోని ప్రతి కాలనీకి నీటి సరఫరా అందేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవ తో గ్రామాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నాయకులు నెట్టెం రాంబాబు తెలిపారు. ట్యాంకర్ల ద్వారా నీటి సమస్యను పరిష్కరించిన నెట్టెం రాంబాబు గ్రామస్తుల నుంచి ప్రశంసలు అందుకున్నారు.

# వినాయక నిమజ్జన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ వి.రత్న

**హిందూపురం మేజర్ న్యూస్ :** పట్టణంలో శుక్రవారం జరిగే శోభయాత్ర (వినాయక ఊరేగింపు కార్యక్రమం) నిమజ్జన కార్యక్రమాల బందోబస్తు ఏర్పాట్లను గురువారం సాయంత్రం హిందూపురం పట్టణంలో జిల్లా ఎస్పీ వి. రత్న పర్యటించి నిమజ్జనం,శోభయాత్ర ఏర్పాట్లను అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా మసీద్లు ఉన్న ప్రాంతాలలో పర్యటించి శోభయాత్ర సమయం లో తీసుకోవాల్సిన బందోబస్తు ఏర్పాట్లు జాగ్రత్తలపై పోలీసు అధికారులకు సూచించారు.పోలీస్ అధికారులతో బందోబస్తు ఏర్పాట్ల, నిర్వహించాల్సిన విధులపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు.ఏ చిన్న సంఘటన కూడా తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రజలకు అసౌకర్యం ట్రాఫిక్ సమస్యలు వంటివి రాకుండా చూడాలన్నారు.నిమజ్జన ప్రాంతంలో వృద్ధులు చిన్న పిల్లలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఊరేగింపు నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగే విధంగా పోలీస్ వారికి పట్టణ ప్రజలు సహకరించాలని ఎస్పీ గారువిజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ వెంట డిఎస్పి కె.వి మహేష్, సిఐ,ఎస్ఐలు ఇతర అధికారులు ఉన్నారు.



# మేఘా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే రాజు



**మడకశిర, మేజర్ న్యూస్:** ప్రముఖ అమర్ రాజా కంపనీ ఆధ్వర్యం లో సోమవారం పట్టణం లో నీ యాదవ కళ్యాణ మండపం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తామని స్థానిక ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండు మల తెలిపారు.గురువారం స్థానిక పట్టణం లో నీ ఆర్ అండ్ బీ వసతి గ్రహం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, నియోజక వర్గం లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ప్రముఖ అమర్ రాజా కంపెనీ వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని,అదే విధంగా ఆధార్ కార్డు,పాస్ ఫోటోలు,చదువు కున్న సర్టిఫికెట్లు,నిరుద్యోగులు తమ వెంట తీసుకొని రావాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ గుండు మల,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయల చెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు మేకలపల్లి గ్రామానికి చెందిన లోకేష్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తన తండ్రి వెంకటరాముడు ఐదో వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు పరిమి కృష్ణవేణి, విక్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేష్ కుటుంబ సభ్యులతో పాటు వృద్ధులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంపై చిన్నారులకు అవగాహన



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పౌష్టికాహారం పై చిన్నారులకు అవగాహన కార్యక్రమాన్ని నగరంలోని రాణి నగర్ 4 అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ లక్ష్మీనరసమ్మ చిన్నారులకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల లభించే అనేక ప్రయోజనాల గురించి చిన్నారులకు వివరించారు. పౌష్టిక ఆహారం మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు ప్రతి రోజు తప్పనిసరిగా గుడ్డు తీసుకోవాలని తెలియజేశారు.

## జై వినాయక... జై జై వినాయకా ..

# గణపతి పప్పా మోరియా

### గంగ ఒడికి చేరిన గణనాథులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో వినాయక ఉత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. భాద్రపద మాసం శుక్ల చతుర్థి శనివారం ప్రారంభమైన వినాయక ఉత్సవాలు నిన్నటితో ఆరు రోజుకు చేరుకున్నా యి. భక్తుల నుంచి విశేష పూజలు, హారతులు అందుకున్న గణనాథులు గురువారం గంగ ఒడికి చేరాయి. ఆరు రోజులపాటు భక్తులు గణనాథులకు శాస్త్రవేత్తంగా నిత్య పూజలు ఆచరించారు. పట్టణంలో వివిధ రూపాల్లో వెలసిన గణనాథులు సాయంత్రం పుర వీధుల వెంబడి విశేష జన వాహని నడుమ, డప్పు వాయిద్యాలతో, యువత కేరింతలతో జలదికి బయలుదేరాయి. పట్టణములోని తలారి వీధిలో భజరంగి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వెలసిన వినాయకుడు ఆరు రోజుల అనంతరం నిమజ్జనం కావడంతో వినాయక మండపం వద్ద ఉదయం నుంచి సందడి నెలకొంది. విశేష పూజల అనంతరం భారీ వినాయక ప్రతిమను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ పై కొలువు తీర్చారు. యువతి యువకులు, చిన్నారుల తీరింతలతో గణనాథున్ని నిమజ్జనానికి తరలించారు. తొలుత తలారి వీధి నుంచి ప్రారంభమైన శోభాయాత్ర మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం, సిండికేట్ బ్యాంక్, కవిత హోటల్ ప్రధాన రహదారి మీదుగా పట్టణ శివారు అనంతపురం బళ్లారి జాతీయ ప్రధాన రహదారి వరకు కొనసాగింది. శోభాయాత్రలో భాగంగా మహిళలు, యువతతో పాటు చిన్నారులు జై వినాయక... జై జై వినాయకా.. గణపతి పప్పా మోరియా అంటూ ఉత్సాహంగా చిందులు వేయడంతో రహదారి పొడవునా సందడి నెలకొంది. వినాయకుని నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఒకరోజు ముందు స్వామి లడ్డు ప్రసాదానికి వేలంపాట నిర్వహించారు. శోభాయాత్ర అనంతరం పట్టణ శివారు చిన్న ముష్టూర్ సమీపాన హంద్రీ నీవా సుజల స్రవంతి ప్రధాన కాలువలోని కృష్ణా జలాల్లో గణనాథుని ప్రతిమను గంగ ఒడికి చేర్చారు. పట్టణములో పలు వీధుల్లో వెలసిన గణనాథుల ప్రతిమలను భారీ ఊరేగింపు నడుమ నిమజ్జనం చేశారు. శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అర్బన్ సీఐ సురేష్ బాబు పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## నగర మేయర్‌ను కలిసిన మ్యాచ్ రెఫరీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ను కలిసిన దులీప్ ట్రోఫీ మ్యాచ్ రెఫరీ ఇక్బాల్ సిద్ధికీ గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం అనంత క్రీడా మైదానం వేదికగా జరుగుతున్న క్రికెట్ టోర్నీలో వివిధ అంశాల గురించి ప్రధానంగా వారు చర్చించారు. మ్యాచులు జరుగుతున్న తీరు హాజరైన వివిధ క్రీడాకారుల గురించి వారు చర్చించుకున్నారు అదేవిధంగా అత్యంత ప్రసిద్ధి చెందిన అనంతపురం నగరానికి మేయర్ గా మహమ్మద్ వసీం సలీం కు అవకాశం రావడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముస్లింల స్థితిగతులపై ఆయన చర్చించారు. దిలీప్ ట్రోఫీ జరిగేంతవరకు అనంతలో ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

## పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ఓంశాంతి నగర్ లో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ప్రజలను పలకరిస్తూ మంచి,చెడులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అలాగే వార్డులో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలోతాడిపత్రి జనసేన పార్టీ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి, బిజెపి, జనసేన, టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఎర్ర మట్టి



అనధికార వెంచర్లకు మట్టి తరలింపు



# అక్రమ ఎర్ర మట్టి దందా

▸▸ మొదటి పేజీ తరువాయి

కొనసాగుతుంది. అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో ఎర్రమట్టి తవ్వకాలు చేస్తు కొండలను పిండి చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం లో కొత్తపేట రెవిన్యూ పరిధిలోని మామిళ్లచేరువు గ్రామ సమీపంలో ని 652 సర్వే నెంబరు లో గల కొండలో అక్రమ మట్టి తరలించి లక్షలు సోమ్ము చేసుకున్నారు. ప్రస్తుతం టిడిపి ముసుగులో వైసిపి నాయకుల వేంచర్లు కు ఎర్రమట్టి తరలిస్తూ ప్రభుత్వ అదాయానికి భారీగా గండికొడుతున్నారు. గుత్తి పట్టణం సమీపంలోని అనంతపురం రోడ్డు ఒక వైసిపి నాయకులు కౌన్సిల్ కో అప్షన్ సభ్యుడు కు సంబంధించిన గుత్తి రెవెన్యూ 599 సర్వే నెంబర్ విలువైన స్థలంలో వైసీపీ రియల్ ఎస్టేట్ వ్యాపారి చోట టిడిపి నాయకులు వేస్తున్న అనాధికారక ప్లాంటు్ల అక్రమంగా మట్టి తరిలిస్తున్న రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ వేంచర్లు కు ఒక ట్రిప్పు రూ.5000లు ప్రకారం నాలుగు టిప్పర్లతో నాలుగు రోజులు గా మట్టి తరలిస్తున్న చర్యలు తీసుకోవాల్సిన ఆధికారులు మాకు ఏమి సంబందం లేనట్లు రెవిన్యూ కార్యాలయానికి పరిమితం అయ్యారని ఆరోపిస్తున్నారు. అధికారుల అండదండలతోనే ఈ మొత్తం వ్యవహారం కొనసాగుతోందని తీవ్ర స్థాయిలో అరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వంలో పడా నాయకులుగా వ్యవహరించిన వారే ప్రస్తుతం ఈ కార్యక్రమాలను యదేచ్ఛగా చేస్తున్నారంటూ బలమైన విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తుంది. ఇప్పటికీ అక్రమార్కులకు అడ్డు చెప్పేవారు కూడా లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగుతోంది అంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి అడ్డుకట్టపడేనా అంటూ ప్రశ్నిస్తున్నారు.

### ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : తహశీల్దార్

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మట్టి తరలించిన అనాధికార వెంచర్లు వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ డి ఓబులేసు అన్నారు. అక్రమ మట్టి దందాపై తహశీల్దార్ ఓబులేసుతో ఫోన్‌లో సమాచారం అడగగా ప్రస్తుతం తము విధి నిర్వహణలో బాగంగా విజయవాడ వరధ ప్రవాహిత ప్రాంతాల్లో ఉన్నాట్లు అయన తెలిపారు. కాగా మండల పరిధిలో అక్రమ మట్టి దందా తమ దృష్టికి రాలేదన్న రు తాము విచారణ చేపట్టి అక్రమార్కులపై చట్టరీత్యా చర్యలు చేపడతామన్నారు



# ఇషాన్ కిషన్ సూపర్ సెంచరీ..

▸▸ మొదటి పేజీ తరువాయి

375 పరుగులు చేసింది. ఇండియా బీ జట్టు బౌలర్లలో ముకేష్‌కుమార్ 3, నవదీప్ శైనీ, రాహుల్ చాహర్ చెరో వికెట్ తీసుకున్నారు.

### ఇండియా-ఏ జట్టు 288/8

మరో మ్యాచ్‌లో ఇండియా ఏ, డీ జట్లు పోటీ పడ్డాయి. టాస్ నెగ్గిన ఇండియా డీ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. ఇండియా ఏ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆటముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి 288 పరుగులు చేసింది. జట్టులో సామ్స్ ములానీ 88(8 ఫోర్లు, 3 సిక్స్‌లు), తనుష్ కొటియన్(6 ఫోర్లు, ఒక సిక్సర్)లు అర్ధసెంచరీలో ఆకట్టుకున్నారు. ఐపీఎల్ స్టార్ ప్లేయర్ రియాన్ పరాగ్ 29 బంతుల్లో 5 ఫోర్లు, సిక్సర్ సహాయంతో 37 పరుగులు చేశారు. ఇండియా డీ బౌర్లలో హర్షిత్ రాణా, కవిరప్ప, అర్ష్‌దీప్ సింగ్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

# నేడు పల్లెల్లో గ్రామసభలు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు శుక్రవారం మండల పరిధిలోని బోడాయిపల్లి, వెలమకూరు, ఆలూరు గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి ఈ గ్రామ సభలు ప్రారంభమవు తాయన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ గ్రామసభల్లో పాల్గొని అక్కడ నెలకొన్న వివిధ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తేవాలని వారి కోరారు.

## కడప డీఈవో కార్యాలయ సిబ్బందిపై దాడి మంచిది కాదు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కడప డి ఇ ఒ కార్యాలయ సిబ్బంది పై దాడి చేయడం మంచిది కాదని, ఎప్పుడు కూడా జిల్లా కార్యాలయ సిబ్బంది తో ఇబ్బంది కర పరిస్థితి ఉంటే ఉన్నత అధికారుల కు తెలియ చేసి సమస్యలను పరిష్కారం చేసుకో వాలి. ఘర్షణ వాతావరణం ఎప్పటికీ సమస్యలను పరిష్కారం కాబడవు. ఉద్యోగులందరూ ఒకరికొకరు తోడుగా ఉండాలని జిల్లా ఎస్ టి యు సంఘము బాధితులకు అండగా ఉంటుందని అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు తెలిపారు.

## బహుళ ప్రయోజన సౌకర్య గోదాముల నిర్మాణాలను 2 వారాల్లోపు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అనంతపురం మేజర్ న్యూస్:** జిల్లాలోని బహుళ ప్రయోజన సౌకర్య గోదాముల(ఎం.పీ.ఎఫ్.సి) నిర్మాణాలను 2 వారాల్లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గురువారం సాయంత్రం బుక్కరాయసముద్రం మండల కేంద్రం పరిధిలోని దేవరకొండ పక్కన ఉన్న రెండు బహుళ ప్రయోజన సౌకర్య గోదాముల(ఎం.పీ.ఎఫ్.సి)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 52 బహుళ ప్రయోజన సౌకర్య గోదాముల నిర్మాణం చేపట్టగా, వాటికి సంబంధించి మిగిలి ఉన్న పనులను వచ్చే రెండు వారాల్లోపు వేగంగా పూర్తిచేయాలని ఆదేశించారు. పూర్తయిన అన్ని గోదాములను అప్పగించి ప్రారంభోత్సవాలు చేయాలన్నారు. అన్ని గోదాములకు అప్రోచ్ రోడ్లను వేయాలని, మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. ఈ వారంలోపు అన్ని గోదాములను తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా గోదాములు ఏఏ స్టేజీలలో ఉన్నాయి అనేదానిపై వివరాలు సిద్ధం చేయాలన్నారు. ఆయా గోదాముల భవన నిర్మాణాలు పూర్తయిన వాటికి సంబంధించి బిల్లులను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ అరుణకుమారి, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, మార్కెటింగ్ డిఈ రఘునాథ్, పిఐసి బాల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థినులకు వైద్య పరీక్షలు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అమరాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పలువురు విద్యార్థినిలకు సాధారణ జ్వరాలు వ్యాప్తి చెదంతో వైద్యాధికారుల ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఏ.మురళీకృష్ణ తెలియజేశారు. రెండు రోజులుగా గురుకుల పాఠశాల చుట్టపక్కల ప్రాంతంలో సాధారణ జలుబు, జ్వరాలు అధికంగా ఉండటంతో పాఠశాలలో విద్యార్థినిలకు ప్రిన్సిపల్ పద్మావతి, అమరాపురం పీహెచ్‌సీ వైద్యులు మనోహర్ నాయక్, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 20 మంది గురుకుల విద్యార్థినిలకు సాధారణ జ్వరం సోకినట్లు తేలడంతో తగిన మందులు వైద్యులు అందించినట్లు డీసీవో తెలిపారు. గురుకుల పాఠశాలలో దాదాపు పది రోజుల వ్యవధిలో 30 మందికి జ్వరాలు అని తేలితే, గురుకులంలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం తల్లితండ్రుల విజ్ఞప్తి మేరకు ఇళ్లకు పంపించినట్లు తెలిపారు. గురుకులంలో 480 మంది విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించగా సాధారణ లక్షణాలు ఉన్న వారికి మలేరియా పరీక్షలు నిర్వహించగా నెగిటివ్ రిపోర్టు వచ్చిందని తెలిపారు. ముందు జాగ్రత చర్యగా గురుకులంలో రెండు రోజుల పాటు వైద్యాధికారుల నిరంతర పర్యవేక్షణలో ఉంచినట్లు తెలిపారు.

## సీతారాం ఏచూరి మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటు

### – సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి ప్రజా పోరాటాలకు, జాతీయ రాజకీయాలకు తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏచూరి మృతికి ప్రపంచ కమ్యూనిస్టు నాయకులు, దేశంలోని రాజకీయ పార్టీల నాయకుల సంతాపం తెలుపుతు న్నట్లు తెలిపారు. మృతి అనంతరం ఏచూరి పార్థివ దేహాన్ని ఎయిమ్స్ కు అప్పజెప్పడానికి నిర్ణయం తీసుకోవడం సమాజం పట్ల ఆయనకున్న ముందుచూపు వైద్య విద్యార్థుల పట్ల బలమైన అభిప్రాయం మరణం తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడాలి అనేటువంటి ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయం చాలా గొప్పది అన్నారు. రాజ్యసభ సభ్యులుగా, సిపిఎం ప్రధాన కార్యదర్శిగా, మూడు మార్లు జెఎన్‌యూ అధ్యక్షులుగా బాధ్యతలు వహించిన గొప్ప నేత అరుణతార అస్తమించినట్టుగా భావిస్తున్నాను. భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ అనంతపురము జిల్లా సమితి తరఫున ఆయనకు సంతాపం ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పరిధిలోని కళ్యాణదుర్గం బైపాస్ సమీపంలో ఉన్న ఎన్ ర్ కాలనీలో సునీల్ (22) అనే యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎంబీఏ పూర్తి చేసిన అతను ప్రేమ వివాహం చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. గత తొమ్మిది నెలల క్రితం ఆమె తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లిపోవడం తో అప్పటినుంచి మనస్థాపంతో జీవనం సాగిస్తున్నాడు. గురువారం ఉదయం ఒక్కసారిగా ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గుర్తించారు. దీంతో సమాచారాన్ని పోలీసులకు అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని విచారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయతీలకు ట్రాక్టర్లను పంపిణీ..



మడకశిర, మేజర్ న్యూస్ : ప్రభుత్వం నుండి పంచాయతీలకు నూతనంగా మంజూరైన 30 ట్రాక్టర్లను ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండు మల ప్రారంభించారు. .స్థానిక పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నియోజక వర్గ వ్యాప్తంగా వివిధ పంచాయతీలకు చెత్త సేకరణ కొరకు ప్రభుత్వం నుండి మంజూరైన 30 నూతన ట్రాక్టర్ లను వారు ప్రారంభించిన అనంతరం పట్టణం లో ట్రాక్టర్ల తో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, అన్ని మండలాల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, సర్పంచులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలసిన సత్యసాయి ట్రస్ట్ సభ్యులు

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి ట్రస్టు సభ్యులు ఆర్జే రత్నాకర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. వరదల కారణంగా విజయవాడ పట్టణంలో నష్టపోయిన దాదాపు 7వేల కుటుంబాలకు శ్రీ సత్య సాయి ట్రస్టు తరపున బుధవారం 20 రకాల నిత్యావసర వస్తువులతో కూడిన కిట్లను సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది. కాగా గురువారం శ్రీ సత్య సాయి ట్రస్టు సభ్యులు ఆర్జే రత్నాకర్ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు తో పాటు ఐటీ శాఖ మంత్రి లోకేష్ ను కలిశారు. విజయ వాడ నగరంలో సత్యసాయి ట్రస్టు తరఫున బాధితులకు అందజేసిన నిత్యవసర సరుకుల పంపిణీ గురించి రత్నాకర్ ముఖ్యమంత్రి కి తెలియజేశారు. భారీ వర్షాల కారణంగా విజయవాడ పట్టణం వరదనీటితో అతలాకు తలం అయిన సందర్భంలో సత్యసాయి ట్రస్ట్ తరపున సేవా సమితి సభ్యులు అందించిన



సేవా కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సత్యసాయి ట్రస్టు సభ్యులను అభినందించారు. దాదాపు 100 ట్రక్కుల ద్వారా విజయవాడ నగరంలోని 7వేల కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందించడంపై ముఖ్యమంత్రి ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు 600 మంది సేవాదళ్ సభ్యులతో నగరంలోని ప్రజలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడం పట్ల ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్ ను అభినందించారు.

ఇలాంటి సేవా కార్యక్రమాలు సత్య సాయిబాబా స్ఫూర్తితో నిరంతరం కొనసాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నట్టు రత్నాకర్ తెలియజేశారు.

## "స్వచ్ఛతా హి సేవా" కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించండి..

### – జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్ : ఈ నెల 17వ నుంచి అక్టోబరు 2వ వరకు నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులతో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ముందస్తు ప్రణాళిక చర్యలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.భారత ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి సంవత్సరం స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సంవత్సరం సెప్టెంబరు 17వ నుండి అక్టోబరు2 వరకు క్లీన్లెన్స్ ఈజ్ సర్వీస్ " అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. అందులో భాగంగా ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్డి లు డిఎల్పిఓ లు, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. 2023లో "చెత్త లేని భారతదేశం" అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా ఈ సంవత్సరం 2024లో "స్వభా వ్ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత" సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టడం చేపట్టడం జరుగుతుందని జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆయా శాఖల ద్వారా సమన్వయం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ విజయ కుమార్, డ్వామా పిడి విజయ ప్రసాద్ , పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద్, సిపిఓ విజయకుమార్, సాంఘిక సంక్షేమశాఖ డిడి శివరంగ ప్రసాద్ పాల్గొన్నారు.

## రైతుల పట్ల చిత్తశుద్ధికలిగిన ప్రభుత్వం

### – రైతులను ఆదుకోవాలనే ఆలోచన ఉన్న ప్రభుత్వం – వచ్చే రోజులలో రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు

### – రైతులకు ఉలవలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, మేజర్‌న్యూస్ : రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఇతోధికంగా సాయం చేసి ఆదుకోవాలన్న ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రభుత్వానికి ఉందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి రైతు సేవా కేంద్రం వద్ద కదిరి ఏడీఏ సత్యనారాయణ అధ్యక్షతన రైతులకు ప్రత్యామ్నాయ పంటకు సంబంధించి ఉలవల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగానే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో అందిస్తున్న ఉలవలను రైతులకు ఎమ్మెల్యే కందికుంట పంపిణీ చేశారు. మొదటగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా రైతులు వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు నష్టపోకూడదని, రైతులను ఆదుకోవాలన్న ఆలోచనతో ప్రత్యామ్నాయ పంటల సాగుకై ఉవలు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఓ వైపు ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా ,కష్టాల్లో ఉన్నా కూడా రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కృషి చేస్తున్నారని,



రైతులు సైతం అర్థం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం కష్టాలలో ఉన్నా కూడా 10కిలోల ఉలవల బస్తా రూ. 870లు అయితే రూ. 696లు సబ్సిడీతో పోనూ రైతులు మిగిలిన మొత్తంను తీసుకెళ్లవచ్చాన్నారు. గత ప్రభుత్వం రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు ఇవ్వలేదని, మళ్లీ పూర్తి స్థాయిలో రైతులకు డ్రిప్‌ను అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీ నీవా ప్రాజెక్టుతో మెయిన్ బ్రాంచ్ కెనాల్ నీరు ఇచ్చారని, గత ప్రభుత్వం రైతులకు నీరు అందించలేదని, త్వరలోనే హంద్రీనీవా మెయిన్ బ్రాంచ్ కెనాల్‌కు నీటిని విడుదల చేస్తామని, అలాగే తాగునీటి, సాగునీటికి సైతం ఇబ్బందులు పడుతున్న తలుపుల, ఎన్‌పీకుంట మండలాలకు నీటిని అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కార్యక్రమ మొదటగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్ర సాద్‌ను ఏడీఏ సత్యనారాయణ, ఏఓ శ్రీనివాసులురెడ్డిలు పుష్పగుచ్ఛం అందజేసి, ఆపై సన్మానించారు. కార్యక్రమంలో రైతు సేవా అధికారులతో పాటు, తెదేపా నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

**రామగిరి మేజర్ న్యూస్ :** పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ గార్ల ఆధ్వర్యంలో గురువారం పేరూరు డ్యామ్ జిల్లా పరిషత్ హై స్కూల్ నందుఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత గుండె వైద్య శిబిరం మార్క్ సూపర్ స్పెషాలిటీ ఉండే ఆసుపత్రి వారు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో పేరూరు సమీప ప్రాంత ప్రజలు దాదాపు 340 మంది మహిళలు పురుషులు పాల్గొని పరీక్షల నిర్వహించుకోవడం జరిగింది. ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు డాక్టర్ రామ్మోహన్ చౌదరి పేర్కొన్నారు. ఉచిత గుండె వైద్య శిబిర అన్ని నిర్వహించినందుకు ప్రజలు వైద్య శిబిర నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఉచిత గుండె వైద్య శిబిరంమండల కన్వీనర్ సుధాకర్ డాక్టర్ రామ్మోహన్ చౌదరి ముత్యాలంపల్లి, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు ,మాజీ ఎంపీపీ పరందామయాదవ్, నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు, గ్రామ



కమిటీ అధ్యక్షుడు సుబ్బు, జడ్పీ హైస్కూల్ చైర్మన్ కేశవ, స్థానిక ముఖ్య నాయకులు డాక్టర్ గడ్డం ముత్యాలప్ప ,డి పోతన్న ,చిత్తరంజన్, కె.వి రామంజి ,సురేష్, శ్రీనివాసులు ,మురళి ,దాదు, చందు, అప్పిరెడ్డి ,టి.గోపాలప్ప, ఓబుళపతి, భాస్కర్ రెడ్డి, టైలర్ నరసింహులు ,వారాధ, దిష్ రామంజి, ప్రదీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య, సంక్షేమం కోసమే పోషణ మహా కార్యక్రమం

**- సిడిపిఓ కవితా దేవి, గంగాభవాని**

**రామగిరి మేజర్ న్యూస్:** మహిళలు పిల్లల ఆరోగ్య సంక్షేమం కోసమే అంగన్వాడీ కార్యాలయాల్లో పోషణ మహా కార్యక్రమం నిర్వహించడం అయినదని సిడిపిఓ కవితా దేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాభవాని పేర్కొన్నారు. గురువారం మండలంలోని పోలేపల్లి పంచాయతీలో చెర్లోపల్లి, పాపిరెడ్డి పల్లి, అక్కంపల్లి గ్రామాల అంగన్వాడి కేంద్రంలో పోషణ మహా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లిమెంటరీ ఫీడింగ్ లో ఆహార వైవిధ్యం కోసం అవగాహన కల్పించడం కోసం స్థానిక ఆహార పదార్థాల ద్వారా కాంప్లిమెంటరీ ఫుడ్ వంటకాలను వండడం పై ప్రదర్శన ఇవ్వడం జరిగింది. అలాగే తల్లిపాల ప్రాముఖ్యతపై కూర్చి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పిల్లల కోసం రక్తహీనత శిబిరం యుక్త వయసులో ఉన్న బాలికల కోసం ఈ రక్తహీనత శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ,పునరుత్పత్తి వయసులో ఉన్న మహిళలకు రక్తహీనత శిబిరం రక్తహీనత



పరిష్కరించడానికి ఆయుష్ పాత్ర పై వేబినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను మహిళలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రామేశ్వరి , ఈ లావణ్య, సరళ, నీలిమ , సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# 8వ రోజుకు చేరిన వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్డిటి మైదానంలో ఎనిమిదవ రోజు కూడా శ్రీ అటల్ బిహారి వాజ్ పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి.మొదటి మ్యాచ్ గొట్లూర్ టీం కి సంపేట్ల టీం మధ్య జరిగిన మ్యాచ్లో దంపేట్ల టీం మీద గొట్లూర్ టీం 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. రెండవ మ్యాచ్ మేడపురం కింగ్స్ టీం కి



రోద్దం టీం కి మధ్య జరిగిన మ్యాచ్లో రోద్దం టీం మీద మేడపురం కింగ్స్ టీం 62 పరుగుల తేడాతో గెలుపొందింది.మూడవ మ్యాచ్ మేడపురం కింగ్స్ టీం కి గోట్లూర్ టీం మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్లో గోట్లూర్ టీం మీద మేడపురం కింగ్స్ టీం 6 పరుగుల తేడాతో గెలుపొందింది.నాలుగవ మ్యాచ్ ఫాయాజ్ టీం కి ఎంజి వారియర్స్ టీం కి మధ్య జరిగిన మ్యాచ్లో ఎంజి వారియర్స్ టీం మీద ఫాయాజ్ టీం 28 పరుగుల తేడాతో గెలుపొందింది.ఐదవ మ్యాచ్ ఫాయాజ్ టీం కి స్టార్ 11 టీం కి మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్లో ఫాయాజ్ టీం మీద స్టార్ 11 టీం 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ 5 మ్యాచుల్లో తమ ప్రతిభను చూపిన గోట్లూరు టీం వీరు జెఆర్, మేడపురం కింగ్స్ టీం ఎం. సమర, నరేష్, ఫాయాజ్ టీం హుస్సేన్, స్టార్ 11 టీం బాబ్జన్ అనే ఐదుగురు ఆటగాళ్లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో మంత్రి గారి కార్యాలయ ఇంచార్జ్ హరీష్, మంత్రి పిఏ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# 15 నుంచి మంత్రి సత్యకుమార్ జిల్లాలో పర్యటన

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఈనెల 15 నుంచి మూడు రోజులపాటు రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ పర్యటించనున్నారు. ఈనెల 15 ఉదయం ఏడు గంటలకు బెంగళూరు నుంచి రోడ్డు మార్గాన 10:30 గంటలకు ధర్మవరం చేరుకుంటారు. 11 నుంచి నాలుగు గంటల వరకు ధర్మవరంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రి ధర్మవరంలోని బస చేస్తారు. 16వ తారీకు ఉదయం 10 గంటలకు ధర్మారం నుంచి బయలుదేరి 10. 50 కి పుట్టపర్తికి



చేరుకుంటారు. 11 గంటల నుంచి 12:30 పుట్టపర్తి లోని సాయి ఆరామంలో జరిగే ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. 1.20 తిరిగి ధర్మవరం చేరుకొని మూడించి నాలుగు గంటల వరకు ధర్మవరం రైల్వే స్టేషన్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. నాలుగు నుంచి ఐదు గంటల వరకు ఆర్డిటి స్టేడియం నందు జరిగే వాజ్పేయి క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అనంతపురం చేరుకొని రాత్రికి అక్కడే బస చేస్తారు. ఏడవ తేదీ ఉదయం 9 గంటల 40 నిమిషాలకు ధర్మవరం చేరుకుని ఒంటిగంట వరకు స్థానికంగా జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని 1:40 గంటలకు అనంతపురం వరకు జరిగే కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం 4:30 గంటలకు ట్రైన్లో విజయవాడకు చేరుకోవడంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ మూడు రోజుల కార్యక్రమం ముగుస్తుంది.

## చిలకలూరిపేట ఎమ్మెల్యేను

# పరామర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి మేజర్ న్యూస్ :** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ గురువారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు పరామర్శించారు. ఇటీవలే పత్తిపాటి పుల్లారావు తల్లి నారాయణమ్మ అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ



వార్త తెలుసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నారాయణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు.

# అధికారులకు చిత్ర పటాల పంపిణీ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో రాష్ట్ర సిఎం చంద్రబాబు, డిప్యుటి సియం పవన్ కళ్యాణ్, మంత్రి సవితమ్మల చిత్రపటాలను నాయకులు గురువారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగ ఎంపిడిఓ కార్యాలయంలో



అధికారులకు పెద్దకోడిపల్లి నరసింహులు, మండల కన్వీనర్ సిద్దలింగప్ప ఆధ్వర్యంలో అధికారులకు చిత్రపటాలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, తేదేపా నాయకులు చాకార్లపల్లి శ్రీరాములు, పెద్దకోడిపల్లి మురళి, ప్రకాష్ తదితరులు పాల్గోన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలకు పలువురు ఎంపిక

**ధర్మవరం మేజర్ న్యూస్:** మండల స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ క్రీడా పోటీలకు ధర్మారం మండలం నుంచి పలువురు క్రీడాకారులను ఎంపిక చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానం నందు ఎస్ జి ఎఫ్ ఐ మండల స్థాయి క్రీడా పోటీలను గురు



వారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ఎంఈఓ గోపాల్ నాయక్ బాలికలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమము పీడీలు రఘునాథరావు నాగేంద్ర వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వాలీబాల్ కబడ్డీ కోకో యోగ చెస్ బ్యాడ్మింటన్ క్రీడల యందు పోటీలు నిర్వహించి ధర్మవరం మండలం జట్టులను ఎంపిక చేసినట్లు మండల కోఆర్డినేటర్, హై స్కూల్ పిడి రఘునాథరావు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయ

# అవార్డు గ్రహీత రాధా సేవలు అభినందనీయం

**-మండల విద్యాధికారులు జాన్ రెడ్డప్ప, గోపాల్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా గోరంట్ల మండలంలోని కోరేవాండ్లపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న రాధా కు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడంతో పాటు విద్యార్థుల అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషి అభినందనీయమని మండల విద్యాధికారులు జాన్ రెడ్డప్ప మరియు గోపాల్ లు కొనియాడారు. పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు టి రాధా కు మండల ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఘన సన్మానం నిర్వహించారు. గురువారం ఎంఆర్సి భవనంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎంఈఓ జాన్ రెడ్డప్ప, గోపాల్, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, అశోక్, నాగరాజు, దామోదర్ రెడ్డి, ప్రవీణ్, రజిత, నాగమని, రిటైర్డ్ ఉపాధ్యాయులు కేవిఎల్ నంజుండప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన రాధా కోరవాడ్లపల్లి పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా పని చేస్తూ విద్యార్థులకు చక్కటి బోధన సైన్స్ ఫెయిర్ విషయాలపైన అవగాహన కల్పించి మెరుగైన విద్యను అందించి అలాగే సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలో సరైన వసతులు ఏర్పాటు చేయడం విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు ఇవ్వడం తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

# సీతారాం ఏచూరి మృతి దేశానికి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

## – ఆయన మృతిపై సిపిఎం నాయకుల నివాళి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రజా ఉద్యమ నేత సీతారాం ఏచూరి అనారోగ్యంతో గురువారం తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పై మండల కేంద్రంలో సిపిఎం సీనియర్ నాయకులు పివి రమణ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఏచూరి మృతి పార్టీతో పాటు దేశానికి కూడా తీరనిలోటు అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు సిపిఎం పార్టీ పనిచేస్తుందని వివరించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం నాయకులు శ్రీరాములు, కుళ్లా యప్ప, నరసింహులు, రామచంద్ర, వీరేంద్ర, అజయ్, శాంతమ్మ, రేణుక , ఏంటమ్మా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉలవలు పంపిణీ



కదిరి, మేజర్ న్యూస్ : నంబులపూల కుంట మండల కేంద్రంలో 1,2 రైతు సేవ కేంద్రాల వద్ద గురువారం రైతులు ప్రత్నామ్నాయ పంటల సాగు చేసుకుని క్రమంలో ప్రభుత్వం సబ్సిడీతో ఉలవలు పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమం శుక్రవారం సైతం కొనసాగుతుందని వివరించారు. 400 కిద్నాల ఉలవలు 80 శాతం రాయితీతో పంపిణీ చేయడం జరుగుతుందని ఏవో వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజనమ్మ, టిడిపి నాయకులు గంగిరెడ్డి, మౌలా శివారెడ్డి గంగ శేఖర్, నరసింహారెడ్డి, బిజెపి నాయకులు బాబ్జాన్ రైతులు పాల్గొన్నారు.

# ఏడు నెలలుగా జీతాలు రాలేదు..

## మేము ఎలా బతకాలంటూ సత్యసాయి తాగు నీటి  కార్మికులు ఆందోళన బాట



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : గత ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా తమను బానిస లాగా చేస్తున్నారంటూ సత్యసాయి నీటి కార్మికులు ఆందోళన బాటన పట్టారు. ఈ నేపథ్యంలో మండలంలోని మురడి – ఎం మనమా పురం గ్రామ మధ్య ఉన్న సత్యసాయి వాటర్ ప్లాంట్ వద్ద తమ ఆందోళన చేపట్టారు. తమకు 7 నెలలుగా జీతాలు రాలేదంటూ ఎలా బతకాలంటే తమ ఆవేదనను వెల్లబోసుకున్నారు. కనీసం ఇంటి అవసరాల కోసమైనా ఒక్క రూపాయి చిల్లు గవ్వ కూడా లేకుండా తమ జీవితాలు ఉన్నాయని. దీంతో తమకు ఆత్మహత్య శరణం అంటూ సత్య సాయి కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలం పరిధిలోని సత్యసాయి కార్మికులు, నిరసన వ్యక్తం చేస్తూ తమ అధికారులు కూడా వినతి పత్రాలు పలుమార్లు సమర్పించిన అధికారుల వైఫల్యంతోనే దీంతో తమ జీవితాలు అగోర అగమ్యాచారంగా మారాయిని తమ ఆవేదనను మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రి స్వామి, గోవింద్ రెడ్డి, ఈశ్వర్, చిదానంద,నాగేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# సబ్సిడీ విత్తనాలు పంపిణీ..



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అల్లుగుండు గ్రామ రైతు సేవ కేంద్రం నందు సబ్సిడి విత్తనాలు పంపిణీ కార్యక్రమం ను గురు వారం మండల వ్యవసాయాధికారిని భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు విచ్చేసి ఆయన చేతులు మీదుగా రైతులకు సబ్సిడి ఉలవలు విత్తనాలు అందించారు. కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యామ్నాయ సబ్సిడి విత్తనాలును 80 శాతం సబ్సిడీ తో అధికారులను కలిసి పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది తోపాటు మురళీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని ఇస్కాన్ ఆలయం సమీపంలో జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో బిజెపి కొట్టాల కు చెందిన హరి అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో అతనిని 108 సహాయంతో అనంతపు రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# రక్తహీనతను సున్నా శాతానికి తగ్గించడమే లక్ష్యం

## – వైద్యాధికారి డాక్టర్ కమల్ రోహిత్ – పోస్టర్ల ఆవిష్కరణ

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ఆరోగ్య పురోగతికి రక్త హీనత ప్రధాన సూచకని అన్ని వర్గాలలో సున్నా శాతం రక్తహీనత లక్ష్యంగా ప్రణాళికలు కార్యక్రమాలు రూపొందించుకొని అవి విజయవంతం కావడానికి గట్టి కృషి చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమల్ రోహిత్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో నిర్వహించిన నులిపురుగుల నివారణ కార్యక్రమం మందులు సిబ్బందికి పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొంటూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నులిపురు గుల నివారణ కార్య క్రమం ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు అర్హులైన 1 నుండి 19 సంవత్సరాల పాఠశా ల పిల్లలకు ఆల్బెండ జోల్ మాత్రల పంపిణీ చేయడం జరుగుతుం దని, మొత్తం 10,285 మంది విద్యార్థులు లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పిల్లలలో పెరుగుదల, బుద్ధి మాంద్యం, చురుకు దనం లేకపోవడం, జ్ఞాన పరిమితి, కడుపునొప్పి, భోజనం చేసిన వెంటనే మల విసర్జనకు వెళ్లడం, చర్మ సంబంధ రోగాలు, బరువు తగ్గడం మొదలగు ఆరోగ్య సమస్యలు రక్తహీనత వలన ఏర్పడతాయని పాఠ శాల విద్యా దశ నుండే నివారణ జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్య క్రమానికి



హాజరైన మండల విద్యాధికారి రమణ మాట్లాడుతూ ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత లో భాగంగా చేతుల శుభ్రత సూత్రాలను అనగా హ్యాండ్ వాష్ ప్రక్రియను భోజనానికి ముందు మల విసర్జన తర్వాత తూచా పాటించినప్పుడు విద్యార్థి దశ నుండి రక్తహీనతను నివా రించవచ్చని తెలిపారు. ప్రభుత్వ, పాఠ శాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ కార్యక్రమ విజయ వంతానికి తమ వంతు కృషి, సహకారం అందిస్తామని తెలియజేశారు. తదుపరి సిబ్బందికి మండల అభివృద్ధి శాఖ సూపరింటెం డెంట్ రెడ్డప్ప వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయులు గంగాద్రి, నారాయణ స్వామి, జనార్దన్ రెడ్డి, రమేష్ నాయక్, నిర్మలమ్మ, గోపీనాథ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరామ రెడ్డి 119 జయంతి వేడుకలు

## – తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, బిపిసిఎల్  మేనేజర్ విక్రాంత్

మడకశిర,మేజర్ న్యూస్ : స్వతంత్ర సమరయోధుడు మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ నీలకంఠాపురం శ్రీ రామ రెడ్డి సేవలను ఆదర్శంగా తీసుకొని, విద్యతో పాటు ప్రతి విద్యార్థి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని కర్ణాటక రాష్ట్రం మైసూర్ కు చెందిన బిపిసిఎల్ కంపెనీ మేనేజర్ విక్రాంత్ హట్ తెలిపారు.మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో స్వర్గీయ శ్రీరామ రెడ్డి 119 వ జయంతి సందర్భంగా  జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, కుటుంబ సభ్యులు హాజరు అయ్యారు..అనంతరం వారు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి,  క్రికెట్ పోటీలను  ప్రారంభించారు.అనంతరం స్వర్గీయ శ్రీ రామ్ రెడ్డి చిత్రప టానికి రఘువీరారెడ్డి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ రెడ్డి  మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం చాలా ఆనందంగాఉందన్నారు. శ్రీరామ రెడ్డి సేవలను విద్యార్థులు ఆదర్శంగా



తీసుకొని విద్యా క్రీడల్లో ముందుకెళ్లాలన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలనీ ఆయన తెలిపారు .15 రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్ లో విద్యార్థులు క్రీడల పట్ల మరింతగా నైపుణ్యం పెంపొందించుకోవడానికి ఎంతగానో దోహదపడుతుందనీ ఆయన తెలిపారు.అనంతరం  శ్రీరామ రెడ్డి సేవలను రఘువీరారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్ , కేటీ శ్రీధర్ వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి క్రైస్తవుడు హద్దులు కలిగి ఉండాలి

## – బైబిల్ మిషన్ ఏడవ వారికోత్సవంలో రెవరెండ్ ప్రశాంత్‌కుమార్, జిల్లా అధ్యక్షులు నెహెమ్య నాగరాజు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బైబిల్ మిషన్ చర్చ్ ఏడవ వార్షికోత్సవం నగరంలోని లలిత కళాపరిషత్ ప్రాంగణంలో జిల్లా అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత  జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే  ప్రార్థించగా దైవ సేవకులు పాటలు పాడి దేవుని నామాన్ని ఘనపరిచారు. పాస్టర్. జి నవీన్ కుమార్ యేసు కృపా మందిరము ఆరాధన జరిగించారు.ముఖ్య ప్రసంగీకులు, బైబిల్ మిషన్ సెక్రటరి  రెవరెండ్ కె ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ దేశానికి నాలుగు వైపులా నాలుగు హద్దులు ఉంటాయని, ప్రతి క్రైస్తవునికి హద్దులు కలిగి ఉండాలన్నారు.పరిశుద్ధత,దిద్దుబాటు,విధేయత లేక లోబడుట,కృతజ్ఞతా స్తుతులు చెల్లించుటగా ఉండాలన్నారు. క్రైస్తవుడు ఆత్మీయంగా ఎదిగి పరలోక రాజ్య వారసులు కావాలని అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు దయచేయాలని బోధించారు. బైబిల్ మిషన్ చర్చి ఏడవ వార్షికోత్సవ సందర్భమున  అసోసియేషన్ గౌరవ సలహా దారులు వై పి బాబు, బిషప్ వాసు అనిల్ కాంత్, పాస్టర్ ప్రకాష్, పాస్టర్ చల్లా కిషోర్ చౌదరి శుభాకాంక్షలు తెలియజేశారు. గౌరవ అతిథులు:రెవ బందెల రాజు, ఏడిపీడబ్ల్యూ, ఏవో గౌరవ అధ్యక్షులు బైబిల్ మిషన్, మాజీ మంత్రి శమంతకమణి, టిడిపి జిల్లా నాయకులు



అశోక్, బైబిల్ మిషన్ ప్రతినిధులుగా రెవ. జాన్సన్, గవర్నింగ్ బాడీ సభ్యులు ,రెవ. శామ్యూల్ కిరణ్, పాస్టర్ ఎం జాన్ రాజేష్ పాల్గొన్నారు.అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాస్టర్స్‌కు 21 మందికి రూ.1000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు.  అసోసియేషన్ విచ్చేసిన అతిథులను మూమెంటో, శాలువాతో సత్కరించారు.పాస్టర్ ఎం జాన్ రాజేష్,ప్రార్థన రెవ కె ప్రశాంత్ కుమార్, సెక్రెటరీ రాజమండ్రి ఆశీర్వాద ప్రార్థనతో కార్యక్రమము ముగించారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. రూఫస్ కుమార్, పాస్టర్. శాంత వర్ధన్ పాస్టర్. జహంగీర్ జాషువా పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కలిగిన వారికి వందరోజుల

# పనిదినాలను కచ్చితంగా కల్పించాలి..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** అర్హత కలిగి జాబ్ కార్డులు ఉన్న వారందరికీ వంద రోజులు కచ్చితంగా ఉపాధి హామీ పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకం , పంచాయతీరాజ్ పనుల ప్రగతి పై సంబంధిత శాఖ అధికారులు,క్షేత్రస్థాయి సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలో నిర్దేశించిన పని దినాలు 79 లక్షలు కాగా ఇప్పటి వరకు సాధించిన పని దినాలు 57. 19 లక్షలుగా (72.39 శాతం) గణాంక వివరాలు ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో కూలీలను ఎక్కువ మోతాదులో భాగస్వామ్యం చేసే దిశగా చిత్తశుద్ధితో ఎంపీడీవోలు, పిఓలు,ఏపీవోలు కృషి చేయాలని సూచించారు. ఇప్పటివరకు అతి తక్కువ ప్రగతి కనబరిచిన ముదిగుబ్బ ,అమరాపురం, పరిగి, హిందూపురం, గోరంట్ల, లేపాక్షి, రొద్దం,కొత్తచెరువు, మడకశిర, పుట్టపర్తి , తనకల్లు మండలాలు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గృహ నిర్మాణ శాఖ పథకాల్లో నిర్మాణాలకు ఉపాధి హామీ ద్వారా 90



రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీకు సంబంధించిన రికార్డులు అన్నింటిని సక్రమంగా నిర్వహించాలని, ఉపాధి హామీ సిబ్బంది పనులు కోరిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పనులు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కొలతల ప్రకారం పనులలో నాణ్యత ప్రమాణాలు ఉండే విధంగా వేతన దారులతో పనులు చేయించాలన్నారు. పెండింగ్ బిల్లులన్నీ ప్రభుత్వం చెల్లించినప్పటికీ లక్ష్యసాధనలో వెనుకంజలో ఉండడం సరికాదన్నారు. ఏమైనా పెండింగ్ బిల్లులు ఉంటే వాటిని సత్వరమే చెల్లించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈఈ, డీఈ లు క్షేత్ర స్థాయిలో ఉపాధి హామీ పనులను తనిఖీ చేయాలని, ఎలాంటి అవకతవకలు లేకుండా వాస్తవ వివరాలు ఉండేటట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కూలీలకు తాగునీటి సౌకర్యం లాంటి వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీరాజ్ ద్వారా మంజూరైన పనులను అక్టోబర్ 2 నాటికి మొదలుపెట్టే విధంగా వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి విజయ ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఈ మురళీమోహన్, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శంకుస్థాపన..

**– అర్బన్ నియోజకవర్గ పరిధిలోని 4పంచాయతీల్లో రోడ్ల నిర్మాణాలు – నారాయణపురం పంచాయతీలో రోడ్ల నిర్మాణానికి భూమిపూజ**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు కూడా గడవక ముందే అర్బన్ నియోజకవర్గ పరిధిలో 3కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయతీల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మూడు కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నారాయణపురం పంచాయతీలో టిడిపి నాయకులతో కలసి 50 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రోడ్లన్నీ అధ్వాన్న పరిస్థితికి చేరుకున్నాయని.. కనీసం వాటిని బాగు చేద్దామన్న ఆలోచన కూడా గత ముఖ్యమంత్రి జగన్ కు లేదన్నారు. దీని వలన ప్రజలు ఎన్నో రకాలుగా ఇబ్బందులు పడ్డారని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించారని.. ఇందులో భాగంగానే అర్బన్ నియోజకవర్గంలోని నాలుగు పంచాయతీలకు సుమారుగా మూడు కోట్ల రూపాయల నిధులు విడుదల చేశారన్నారు. ఇవాళ పనులు ప్రారంభించామని ఖచ్చితంగా నెల రోజుల్లోపు రోడ్ల నిర్మాణాన్ని పూర్తి



చేస్తామని ఆయన అన్నారు. ఆ తర్వాత మరికొన్ని పనులకు ప్రతిపాదనలు కూడా పంపనట్లు వివరించారు. ఇప్పటికే నారాయణపురం బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని.. ఇది ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, పంచాయితి సెక్రటరీ అశోక్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సురేష్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ సర్పంచ్ రామలక్ష్మి, మాజీ సర్పంచ్ ఓబులపతి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ మురళి, మాజీ ఎంపీటీసీ నాగరాజు, టిడిపి రైతు సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక రఘునాథ రాయల్, రజనీ, అక్షిత, అమరనాథ్, అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంతలో శ్రీ వెంకటేశ్వర వైభవం పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్..

**– మొదటి ఆహ్వాన పత్రికను ఎంఎల్ఏకు అందించిన విజయసాయి కుమార్**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14వ తేదిన అనంతపురం గుత్తి రోడ్డులోని శ్రీ7 కన్వెన్షన్ హాల్ లో శ్రీ వెంకటేశ్వర వైభవం కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. ఈ వేడుకలకు సంబందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆవిష్కరించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాంత్రిక జీవితం లో మనిషి ఎంతో ఒత్తిడి కి లోను అవుతున్నారని ఇటువంటి ఆద్యాత్మిక కార్యక్రమాల వలన మానసికంగా, శారీరకంగా ఉపశమనం పొందుతారని అనంతపూర్ లో ప్రతి వారం ఎక్కడో ఒక చోట ఆద్యాత్మిక, సామజిక కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఒక ప్రణాళికను రూపొందిస్తున్నామని ముఖ్యంగా ఈ యొక్క కార్యక్రమం ఎంతో అద్భుతం అని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని నగర వాసులను ఆయన కోరారు. తొలి ఆహ్వాన పత్రికను అనంతపురం అర్బన్ ఎం.ఎల్.ఏ ను దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు అందించి కార్యక్రమానికి సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయ సాయి కుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా క్రమం తప్పకుండ ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కి అనంతపురం లో ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం మన అనంత నగర వాసుల అదృష్టం అని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని స్వామి వారిని దర్శించి వారి కృప కటాక్షలను పొందాలని ఆయన కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం, కుందుర్పి
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, ఎన్‌పి కుంట, గాండ్లపెంట,
విడపనకల్లు, వజ్రకరూరు, అమరాపురం,
రొళ్ల, గుడిబండ, అగళి,
బొమ్మనహాల్,
గుమ్మఘట్ట, నార్పల

## గొడశలపల్లిలో తీవ్ర తాగునీటి ఎద్దడి



హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని గొడశలపల్లి లో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. పంచాయతీ లో రెండు మోటార్ లో ఉన్నప్పటికీ అందులో నీరు వస్తున్నప్పటికీ గ్రామస్తులకు సరిపడా నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో వచ్చే సత్య సాయి, శ్రీరామ్ రెడ్డి తాగునీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు. గ్రామంలో వచ్చే సత్యసాయి నీరు గత ఏడు నెలలుగా కార్మికులకు జీతలు ఇవ్వకపోవడంతో ఆందోళన బాట పట్టారు. ఈ క్రమంలోని సత్యసాయి నీరు గ్రామంలో రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేపథ్యంలో గ్రామంలో వచ్చే శ్రీరామ్ రెడ్డి నీరు గత వారం రోజులుగా రావడం లేదు. దీంతో గ్రామంలో పలు కాలనీలో తాగునీటి ఎద్దడి నెలకొంది. పెద్ద పంచాయతీ కావడంతో నీరు ఏ కొశాను కావడం లేదు. గ్రామంలో పంచాయతీకి సంబంధించి రెండు మోటార్లు పనిచేస్తున్నప్పటికీ చాలీచాలని నీళ్లతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దీంతో గ్రామంలో రైతులు తమ వ్యవసాయ పనులకు వెళ్లకుండా తాగునీటిపై దృష్టి పెట్టారు. గ్రామంలో తోటల్లో ఉండే వ్యవసాయ బోరు ద్వారా నీటిని తెచ్చుకుంటున్నారు. ఈ విషయమై ఎంపీడీవో రఘునాథ్ను వివరణ కోరగా తాగునీటి సమస్య ఉండేది వాస్తవమేనని, అయితే గ్రామంలో తాగునీటి ఎద్దడిని త్వరలోనే అరికడతామని ఎంపీడీవో తెలిపారు.

## చేయి చేయి కలుపుదాం ..

# వరద బాధితులను ఆదుకుందాం




### -కెవిపిఎస్ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత, కేవి పియస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్యల అధ్యక్షతన రెండు సంఘాల ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులను ఆదుకోవాలని విరాళాలు సేకరించారు, ఈ కార్యక్రమంను గుమ్మయ్య గారి పల్లి క్రాస్ నందు ప్రారంభమై ఏటిగడ్డ, పోలీస్ స్టేషన్ మీదుగా కదిరి రోడ్డు వరకు ఇరువైపులా రెండు గ్రూపులుగా ఏర్పడి విరాళాలు సేకరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ గత పది రోజుల క్రితం వరుసగా కురిసిన వర్షాలతో విజయవాడ నగరం అతలాకుతలమై బుడుమేరు నది పొంగి పొర్లి సుమారు 4లక్షల మంది నగర ప్రజలు ఇప్పటికి నరకయాతన అనుభవిస్తున్నారని తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు లేక అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్ష అనుబంధ ప్రజా సంఘాలు కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రజా సమస్యలపై పోరాడడమే కాదు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇలాంటి సంఘటనలు వచ్చినప్పుడు మానవతావాదంతో ప్రజల సహకారం కోరుతూ బాధితులకు అండగా ఉంటాయని తెలియజేశారు. గోరంట్ల ప్రజలు వ్యాపారులు, వ్యక్తులు కెవిపిఎస్ మరియు వ్యవసాయ కార్మిక సంఘాలు చేస్తున్న కార్యక్రమాన్ని హర్షిస్తూ ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి ప్రోత్స హించి దాతృత్వాన్ని చాటుకున్నారని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నార్సింపల్లి ఆంజనేయులు, సాకే వెంకటేశులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మూత్యాలప్ప, కెవిపిఎస్ మండల నాయకులు భాస్కర్, రవి, రామాంజనేయులు, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు బాబా, నంజుడప్ప, ప్రదీప్, శోభ, గంగమ్మ, రామాంజనమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు చేసే

# కఠిన చర్యలు తీసుకుంటాం

### - ఎస్సై సుధాకర్ యాదవ్



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని ఎవరైనా కుట్రపడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎవరిని వదిలే ప్రసక్తి లేదని రామగిరి మండల ఎస్సై జి సుధాకర్ యాదవ్ తెలిపారు. కొందరు స్వలాభం కోసం అమాయకులైన ప్రజలను రెచ్చగొట్టాలా చేయడం మంచిది కాదని ఇటువంటి స్వభావం సమాజానికి చాలా ప్రమాదకరం. మండలంలోని ప్రజలందరూ ప్రశాంతతను కోరుకుంటున్నారు కావున ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .అలాగే ఈ మధ్య పిస్టల్ వ్యవహారం గురించి అసత్య ప్రచారాలు ఎక్కువగా సాగుతున్నాయని, వారి కుటుంబాల మధ్య ఘర్షణను పార్టీలకు ఆపాదించడం మంచిది కాదని, ఇలాంటి అసత్య ప్రచారాలు సోషల్ మీడియాలో కానీ మీడియాలో కానీ సత్య అసత్యాలు కనుక్కొని ప్రచారం చేయాలి .అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో లేని ఆలోచనలు కలిగించి వారిని వారి భావోద్వేగాలను రెచ్చగొట్టడం లాంటివి సమాజానికి చాలా ప్రమాదకరంగా ఉంటుంది. కావున ఇటువంటి అసత్య ప్రచారాలు మానుకోవాలి అలాంటివి చేసేవారి పట్ల పోలీస్ వారు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జాగ్రత్తగా ఉండాలని ఎస్సై సుధాకర్ యాదవ్ తెలిపారు..

## నేడు బాలురకు,

# 18న బాలికలకు టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ నెల 13వ తేదీన బాలురకు 18వ తేదీన బాలికలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ద్వారా టోర్నమెంట్ తో పాటు ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి గోపాల్ మరియు పిడి రామ్మోహన్ తెలిపారు. ఈ టోర్నమెంట్లో బాల బాలికలకు వాలీబాల్ కబడ్డీ బ్యాట్మెంటన్ చెస్ యోగ మరియు అథ్లెటిక్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్ అండర్ 14 మరియు అండర్ 17 బాల బాలికలకు నిర్వహించడం జరుగుతుందని అండర్ 14 బాలికలు 2011 తర్వాత జన్మించిన వారు, అండర్ 17 బాల బాలికలు 2008 తర్వాత జన్మించిన వారికి మాత్రమే నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఇంటింటికి

# తిరిగి సభ్యత్వాలను నమోదు చేయించాలి

### -బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర వెంకట శివ నారాయణ వెల్లడి

**హిందూపురం మేజర్ న్యూస్:**-పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు గురువారం బిజెపి సభ్యత్వ నమోదు పై హిందూపురం, పెనుగొండ, మడకశిర మూడు నియోజకవర్గాల పోలింగ్ బూత్ శక్తి కేంద్ర ఇన్చార్జిల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర వెంకట శివ నారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో బిజెపి ఉన్నందున ఈ అవకాశాన్ని వినియోగించుకొని బిజెపి కార్యకర్తలు ప్రజల అవసరాలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. బిజెపిలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగు సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులందరూ ఐక్యంగా ఉండి సత్యసాయి జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో ఐదు లక్షల మందిని సభ్యులుగా చేర్చాలని నిర్దేశించారు. అందుకు బిజెపి నాయకులు పోలింగ్ బూత్ స్థాయిలో ఇంటింటికి తిరిగి బిజెపి సభ్యత్వాలు సేకరించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఇన్చార్జి బాలకృష్ణ యాదవ్, బిజెపి సభ్యత్వ జిల్లా ఇంచార్జ్ ఏవి రమణమూర్తి, బిజెపి తిరుపతి జిల్లా ఇన్చార్జి పిడి పార్థసారథి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవితేజ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు కే.నాగేష్ ,రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, మూడు నియోజకవర్గాల్లోని మండల అధ్యక్షులు మండల ఇన్చార్జులు పాల్గొన్నారు.



## విజయవాడ వరద బాధితుల కోసం

# విరాళాలు సేకరించిన సిపిఐ నాయకులు



**హిందూపురం మేజర్ న్యూస్:**- సిపిఐ పట్టణ కార్యదర్శి కనిసెట్టిపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ పట్టణంలోని పలు ప్రదేశాలలో నిధి సమీకరణ సేకరించడం జరిగిందని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన ప్రజానీకానికి ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించీ వరద బాధితులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉన్నదని ఆ విధంగా ఇప్పటికే సిపిఐ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వరద బాధితులకు విజయవాడ నందు సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో భోజన వసతి, వాటర్ బాటిల్స్, బిస్కెట్స్, బట్టలు నిత్యవసర వస్తువులు అందిస్తున్నారని అలాగే సిపిఐ రాష్ట్ర సమితి ప్రతి నియోజకవర్గంలోన వరద బాధితుల సహాయ నిధి సేకరించాలని పిలుపునివ్వడం తో గురువారం హిందూపురం పట్టణంలో రూ.30,270 సేకరించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు సిపిఐ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు సమీవుల్లా,కమల్ భాష, చాంద్ బాషా, గంగాధర్, శినప్ప,శివకుమార్, కిరణ్ కుమార్, నౌషాద్, లింగప్ప, ప్రసాద్, అంజనమ్మ, సబీరా, కస్తూరి తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని హనుమేశ్ నగర్ అంగన్వాడి కేంద్రం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ అందుబాటులో లభించే తాజా ఆకుకూరలు, కాయగూరలు, పప్పు దినుసులు మాంసకృతులు లాంటివి ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. అవసరం మేరకు తగిన మోతాదులో పౌష్టికాహారం తీసుకోవాలని ఈ ఆహారం తీసుకోకుంటే పలు రకాల రుగ్మతలు వేధిస్తాయని సూచించారు. దీంతో కిశోర బాలికలు, గర్భిణీలకు, బాలింతలలో పౌష్టికాహార లోపాలు తలెత్తే ప్రమాదం ఉందని సూచించారు. అలాగే అంగన్వాడి కేంద్రాలలో పంపిణీ చేసే బాలమృతం, పాలు, కోడిగుడ్లు అదనపు ఆహారంగా తీసుకుంటే మేలు అని, పౌష్టికాహారం తరచు ఆహారంగా తీసుకోవాలని అన్నారు.

# దేశ ప్రజలు ప్రజా ఉద్యమ యోధుడిని కోల్పోయారు

**– సీతారాం ఏచూరి తుది శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం కృషి – ఎర్రజెండా సిద్ధాంతాలే సీతారాం ఊపిరి**

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** దేశంలో ప్రజా ఉద్యమ యోధుడిని కోల్పో యామని రైతు సం ఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి విచార వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ సిపిఎం జాతీయ కార్య దర్శి సీతారాం ఏచూరి అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ గురు వారం తుది శ్వాస విడిచారన్నారు. ఆయన మృతి దేశ ప్రజలకు, ప్రజా ఉద్య మకారులకు, రైతులకు తీవ్ర ఆవే దన మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నతనం నుంచే ఎర్రజెండానే శ్వాసగా ముందుకు సాగారని, అందులో భాగంగా అనేక పోరాటాలు చేశారని, సిపిఎం అనుబంధ విద్యార్థి విభాగం పురుడు పోసుకుం దంటే కారణం సీతారాం ఏచూరేనని అన్నారు. ప్రజా వ్యతి రేక ప్రభుత్వ విధానా లను ఎప్పటికప్పుడు ఎండగతు బడా బాబులకు కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకం గా కార్మిక, కర్షక , శ్రమజీవులకు అండగా ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. నేడు ఆయన తుది శ్వాస విడిచే వరకు సిద్ధాంతాలే కర్తవంగా పనిచేశారన్నారు. ఆయన మృతి ప్రజ లకు , సిపిఎం పార్టీకి, ఉద్యమకారులకు తీరని లోటని ప్రజా సంక్షేమం కోసం ఆయన అడుగుజా డల్లో నడుస్తూ ప్రభు త్వాలపై అలుపెరగని పోరాటం చేస్తూ పార్టీని ముందుకు నడిపిస్తామన్నారు.

# ఆర్ఎస్ఎస్‌ను గజగజలాడించిన వ్యక్తి కామ్రేడ్ ఏచూరి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్ఎస్ఎస్ ను గజగజలాడించిన తిరుగులేని వ్యక్తి కామ్రేడ్ ఏచూరనీ ఆయన మరణం దేశానికే తీరనిలోటని సీనియర్ కామ్రేడ్ సిహెచ్ నర్సింగ్ రావు అన్నారు. గురువారం పుట్టపర్తి లోని సిపిఎం కార్మిక భవనంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వి రాంభూపాల్ , సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి , పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఓబుల్ హాజరయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి (జ. 1952, ఆగస్టు 12) కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి.%ళి3ఠ% ప్రముఖ భారతదేశ రాజకీయ నాయకుడు, కమ్యూనిస్ట్ యోధుడు. భారత కమ్యూనిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో (మార్క్సిస్ట్) పార్లమెంటరీ వర్గపు నాయకుడు. విశాఖపట్నంలో జరిగిన సీపీఎం మహాసభల్లో అతను పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడని అతని విద్యాభ్యాసమంతా ఢిల్లీ లోనే సాగిందని. ఢిల్లీ ఎస్టేట్ స్కూల్లో పాఠశాల విద్య అభ్యసించాడని సీబీఎస్ఈ పరీక్షలో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారని. సెయింట్ స్టీఫెన్ కళాశాలలో బీఏ(ఆనర్స్) ఆర్థికశాస్త్రం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆర్థికశాస్త్రంలో పట్టా పొందారు. డిగ్రీ, పీజీ రెండింటిలోనూ ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణులయ్యారు. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అరెస్టయ్యారు. ఫలితంగా జేఎన్‌యూలో పీ.హెచ్.డీ లో చేరాడు. 1974లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) లో సభ్యుడిగా ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని. ఆ మరుసటి ఏడాదే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సభ్యునిగా చేరారని అత్యవసర పరిస్థితికి కొంతకాలం ముందు ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారని, దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తర్వాత జేఎన్‌యూ విద్యార్థి



నాయకునిగా సీతారాం ఏచూరి మూడుసార్లు ఎన్నికయ్యారని 1978లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ సంయుక్త కార్యదర్శిగా, ఆ తర్వాత అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి, సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. అమెరికా విదేశాంగ విధానాన్ని ఏచూరి తీవ్రంగా వ్యతిరేకించారు. భారత గణతంత్ర వేడుకలకు బరాక్ ఒబామా ముఖ్య అతిథిగా రావటాన్ని కూడా ఆయన వ్యతిరేకించారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఇంధన రవాణా, వ్యాపారాన్ని నియంత్రించాలన్నదే అమెరికా లక్ష్య మన్నారు . ఇదే కారణంలోనే పాలస్తీనా ప్రజలకు వారి మాతృభూమిపై చట్టబద్ధమైన హక్కు దక్కకుండా సైన్యం జోక్యం చేసుకుంటోదన్నది ఏచూరి ఆరోపణ చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సిపిఎం పార్టీ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈఎస్ వెంకటేష్ జిల్లా కమిటీ సభ్యులు జివెల్ నరసింహులు, లక్ష్మీనారాయణ ,దిల్షాద్ ,జడ్పీ శ్రీనివాసులు తో పాటు సాంబశివ, సిద్దు ,సాకే వెంకటేష్ ,బ్యాల్లా అంజి, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ మాసోత్సవం

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని టి.సదుం గ్రామ పంచాయతీ యర్ర చెరువుపల్లి అంగన్వాడి కేంద్రంలో గురువారం ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా పురవీధులలో ర్యాలీ, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో లభించే పౌష్టిక ఆహారంతో పాటు ఆకుకూరలు, చిరు ధాన్యాలు వాటి అధిక పోషకాలు గలిగిన పదార్థాలు తీసుకో వడం వల్ల ఆరోగ్యంతో పాటు పిల్లలు ఎదుగుదల మెరుగుపడుతుందన్నారు. గర్భవతులు, బాలింతల గృహాలను సందర్శించి పౌష్టి కాహారంపై అవగాహన కల్పిస్తూ వారి ఎదు గుదలకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సూర్య నారాయణ, ఆరోగ్య కార్యకర్తలు కల్పన గంగ, అంగన్వాడి కార్యకర్తలు కమలమ్మ, సుశీలమ్మ, నసీమా, లీలావతి, స్వప్న, ఉమాదేవి, శ్యామల, లక్ష్మీ, అక్కయమ్మ. గర్భవతులు, బాలిం తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రైవేట్ స్కూల్స్ కమిటీ అధ్యక్షుడిగా క్రిష్ణ మోహన్ రెడ్డి ఎన్నిక

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజ కవర్గ ప్రైవేట్ పాఠశాలల కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రంలో ఉన్న శ్రీ జ్ఞాన సాయి విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ కనేకంటి క్రిష్ణ మోహన్ రెడ్డిని గురువారం ఏకగ్రీవంగా ప్రైవేటు



పాఠశాల కరస్పాం డెంట్లు ఎన్నుకోవడం జరిగింది. అలాగే సెక్రెటరీ గా ప్రతిభ స్కూల్ కరెస్పాండంట్ శివ ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ గా అక్షర స్కూల్ స్కూల్ కరెస్పాండంట్ సుదీర్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ ప్రెసిడెంట్ కె ప్రభాకర్, పలు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పై ఏమైనా సమస్యలు వస్తే వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షులు పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి తనను నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## వరద బాధితులకు మాజీ సైనికులు విరాళం అందజేత

కదిరి, మేజర్ న్యూస్: ఇటీవల విజయవాడ భారీ వరదల కారణంగా ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద బాధితులకు సాయం చేయాలని పిలుపునివ్వగా.. కవి ప్రాంతంలోని మాజీ సైనిక సంఘం సభ్యులు స్పందిం చారు. గురువారం రోజు 20,000 చెక్కును ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అందజేశారు. ఆపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను మాజీ సైనిక సంఘం ఉద్యోగులు దృశ్యాలు కప్పి సన్మానించారు.

## జిల్లా ఎస్పీ జగదీష్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా నూతన ఎస్పీ జగదీష్‌ను స్థానిక పోలీసు కార్యాల యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరవకొండ రాజు మాదిగ, రాయలసీమ జిల్లాల హెచ్, అక్కులప్ప మాదిగ,



ఎమ్మార్పీఎస్ అనంతపురం సత్య సాయి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి, కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు జెన్నే సురేష్ బాబు మాట్లాడుతూ జిల్లాలోని దళితులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఎస్పీకి వివరించారు. అంటరానితనం, అస్పృశ్యత, రెండు గ్లాసుల పద్ధతి,ఆలయ ప్రవేశాలు, దళితులపై దాడులు, దౌర్జన్యాలు, దళిత మహిళలపై అత్యాచారాలు, వంటి అఘాత్యాలు, దురాచారాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి, వీటన్నిటిని అరికట్టడంలో ప్రభుత్వ అధికారులు విఫలమవుతున్నారు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నీరుగారుస్తూ,,, దళితులపైనే కౌంటర్ కేసులు నమోదు చేస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, దళితులపైన, దళిత మహిళలపై, విద్యార్థుల పైన దాడులు జరగకుండా,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను పటిష్టంగా అమలుపరచాలని కోరారు.

## సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

**– సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్**

అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ్యులు సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్ గురువారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. సీతారామ్ ఏచూరి ఉన్నతమైన పార్టీ బాధ్యతలు నిర్వర్తించినప్పటికి క్రింది స్థాయి కార్యకర్తలతో కూడా కలసి పోయేవారని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీల ఐక్యతకు సీతారాం ఏచూరి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన మృతి కమ్యూనిస్టులకు తీరని లోటన్నారు.

## గుర్తు తెలియని మహిళ రైలు కింద పడి ఆత్మహత్య

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రామచంద్ర నగర్ రైల్వే గేట్ సమీపంలో రైలు కిందపడి గుర్తు తెలియని మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గుర్తించారు. దీంతో సమాచారాన్ని రైల్వే పోలీసులకు అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. 35 నుంచి 40 ఏళ్ల లోపు ఉన్న మహిళ రైలు కిందపడి ఆత్మహత్య



చేసుకున్నట్లు గుర్తించారు. ఆమె పసుపు పచ్చ పంజాబీ డ్రెస్, ఆకుపచ్చ లెగ్గిన్ ధరించిందని తెలిపారు. ఆమె శరీరం మొత్తం ఛిద్రం కావడంతో కేవలం పి యు కిక్ చెప్పులు మాత్రమే గుర్తించేందుకు ఉన్నాయని తెలిపారు. మృతదేహానికి సంబంధించిన మరిన్ని వివరాలను వారి కుటుంబ సభ్యులు గుర్తిస్తే రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మరిన్ని వివరాలకు 8500 238 200 నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

## దొడగట్ట చెరువు నుంచి అక్రమంగా నీటి చౌర్యం

**– చెరువు మాజీ సర్పంచ్ వంద్రప్ప తన పొలంలోకి నీటిని వాడుకుంటున్నర ని గ్రామస్తుల ఆరోపణ – నీటి పారుదల శాఖ అధికారుల చోద్యం**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని దొడగట్ట చెరువు నుంచి అక్రమంగా నీటి చౌరం జరుగుతుంది. గ్రామంలోని చెరువు ఉండడంతో ఇటీవల కురిసిన వర్షాలు చెరువు నిండింది. ఈ నేపథ్యంలో గ్రామంలో ఉండే చెరువు మాజీ సర్పంచ్ వంద్రప్ప తన పొలంలోకి అక్రమంగా పైపు ద్వారా నీటిని వాడుకుంటున్నాడు. కార్యక్రమంలో గ్రామంలో ఉండే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అతనికొక్కటే ప్రత్యేకమైనటువంటి రూల్ ఉందా, ఆయన చేస్తున్నటువంటి నీటి చౌర్యం పట్ల పలువురు ఖండిస్తున్నారు. గ్రామంలోని నీటి సౌర్యం ఇంత పెద్ద ఎత్తున తన పొలం లోకి తీసుకొని నీటిని వాడుకోవడం పట్ల పలువురు గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకోలేదని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో గ్రామంలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం నీటిపారుదల శాఖ సంబంధించి అధికారులు గానీ, ఏ ఒక్క అధికారులు కూడా అడగనా పాపాన పోలేదు విమర్శిస్తున్నారు. గ్రామంలోనే దాదాపుగా బోర్ల ద్వారా చెరువు మాజీ సర్పంచ్ వంద్రప్ప మాత్రం తన పొలంలోకి మాత్రమే నీటినే వాడుకోవడం పట్ల సర్వత్ర విమర్శలు వెళ్లే వెతుతున్న నేపథ్యంలో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి చవరాన్ని అరికట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.



# గణేష్ నిమజ్జనం విజయవంతం చేద్దాం

## – గుడ్డం కోనేరును పరిశీలించిన నాయకులు

హిందూపురం మేజర్ న్యూస్:–పట్టణంలో శుక్రవారం జరిగే గణేష్ నిమజ్జనం సందర్భంగా నిమజ్జనం విజయవంతం చేయడానికి శాసనసభలు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో గురువారం గుడ్డం కోనేరు నందు నిమజ్జనం ఏర్పాట్లను నాయకులు కౌన్సిలర్లు అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలు కోనేరులో నిమజ్జనం చేయడానికి రెండు భారీ క్రేన్లను కోనేరు వద్ద ఉండేలా ఏర్పాటు చేయడం జరుగుతుందని, రెండు కౌంటర్ల ద్వారా వినాయకులను నిమర్జనం మున్సిపాల్ సిబ్బందితో చేయించడం జరుగుతుందని, అదేవిధంగా కోనేరు ఇరువైపులా బారికేట్లను ఏర్పాటు చేయడం కోనేరు మొత్తంగా వినాయకులు వచ్చే రహదారులలో పూర్తిగా వెలుగులు వచ్చేవిధంగా విద్యుత్ దీపాలను ఏర్పాట్లు చేశామని అధికారుల పేర్కొన్నారు. వినాయక విగ్రహాలు వచ్చే రహదారులలో రోడ్డు కొట్టంగా ఉండే విద్యుత్ తీగలను తొలగించి ఎటువంటి ఇబ్బందులేకుండా చూస్తామని ఎలక్ట్రికల్ అధికారులు వెల్లడించారు. శాంతి భద్రతలు పర్యవేక్షణ ను డిఎస్పి మహేష్ ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు నుండి కోనేరు వరకు పోలీసులు మోహరించి ఆ విగ్రహాలు వద్ద ,కోనేరు వద్ద పోలీస్ సిబ్బంది ఉంచి ఎక్కడ ఎటువంటి వివాదాలకు చోటు లేకుండా పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా తెలుగుదేశం



పార్టీ అధ్యక్షులు వడ్డీ అంజినప్ప ,పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు డి ఈ రమేష్ కుమార్ , మాజీ మున్సిపల్ చైర్మన్ జె వి అనిల్ కుమార్, బిఎస్ విద్యాసాగర్, వైస్ చైర్మన్ బలరామ రెడ్డి, కౌన్సిలర్లు సతీష్ కుమార్, నవీన్, అయూబ్, గిరీష్, రాఘవేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు అమర్నాథ్ వెంకటేష్,నెట్టప్ప, ఆంజాద్, బాబా ,అన్వర్, దేశాయ్, మురళీ , తిరుపతయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు వైటిపి శ్రీనివాసులు, బిజెపి ఆదర్శ, బిజెపి రమేష్ రెడ్డి , జీసీ శ్రీధర్, వరప్రసాద్ , లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మున్సిపల్ కాంట్రాక్టర్ వై సీ ప్రభాకర్ ,మున్సిపల్ సిబ్బంది,ఎం ఈ డి ఇ బాలసుబ్రమణ్యం ఎలక్ట్రికల్ సిబ్బంది తో కలిసి ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది.

# ఎన్ఎబిహెచ్ అక్రిడేషన్ దిశగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

## – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు ఎన్ ఏ బీ హెచ్ అక్రిడేషన్ కి సంబంధించి అన్ని విభాగాధిపతులతో సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశం నందు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఎన్ ఏ బి హెచ్ అక్రిడేషన్ కు అవసరమగు విధి, విధానాలు, పరికరాలకు సంబంధించి అన్ని విభాగాధిపతులతో చర్చించడం జరిగినది. వాటికి సంబంధించిన పరిష్కార మార్గాలు చర్చించడం జరిగింది. ప్రతి విభాగం నందు ఒక నోడల్ ఆఫీసర్ ని గుర్తించి, కమిటీ ఫామ్ చేయడం జరుగుతుంది. ఈ కమిటీ తమ తమ విభాగాల సమస్యలు మరియు ఎన్. ఏ బి హెచ్ కావలసిన స్టాండర్డ్స్ ను అమలు పరచడానికి తగిన కసరత్తు చేయవలసిందిగా అభ్యర్థించడం జరిగినది. వారు ఇచ్చే సూచనలు , పరిశీలనలు వచ్చే సమావేశంలో చర్చించాలని నిర్ణయించడం జరిగినది. తదుపరి సమావేశం ఈనెల 18వ తారీఖున నిర్వహించబడుతుంది. ఎన్ ఏ బీ హెచ్ అక్రిడేషన్ ద్వారా రోగి భద్రత మరియు



హక్కులు, సంక్రమణ నియంత్రణ, మందుల నిర్వహణ, సిబ్బంది అర్హతలు , శిక్షణ, మౌలిక సదుపాయాలు పరికరాలు, నిరంతర నాణ్యత మెరుగుదల వంటి అంశాల మీద ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఎన్ ఎ బి హెచ్ అక్రిడేషన్ సాధించడం ద్వారా ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు, తమ రోగులకు అధిక నాణ్యత సురక్షితమైన , సమర్థవంతమైన సంరక్షణను అందించడంలో తమ నిబద్ధతను ప్రదర్శిస్తారు.

ఈ సమా వేశంలో సర్వజన ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ కుమార్, హెచ్ ఓ డి హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ శ్రీనివాస్ శౌరి, జనరల్ సర్జరీ హెచ్ ఓ డి డాక్టర్ రామస్వామి నాయక్, న్యూరో సర్జరీ హెచ్ ఓ డి డాక్టర్ జి భాస్కర్, ఎమర్జెన్సీ మెడిసిన్ హెచ్ ఓ డి డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ సతీష్, డాక్టర్ శాంతి రెడ్డి, డాక్టర్ శివ శంకర్ నాయక్, డాక్టర్ వైఎంఎస్ ప్రసాద్, అన్ని విభాగాదిపతులు పాల్గొనడం జరిగింది.

ఈ సమావేశంలో ఇంచార్జ్ ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సులు , బయో మెడికల్ ఇంజనీర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోమ, గురువారాల్లో పాఠశాలలు, కళాశాలలను సందర్శించాలి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామ వార్డు సచివాలయ కమిషనర్, డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రతి గ్రామ సచివాలయ వెల్ఫేర్, ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు, వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలకు ప్రతి గురు సోమవారాల్లో గ్రామ సచివాలయ పరిధిలోని అన్ని పాఠశాల లో, జూనియర్ కళాశాలలో సందర్శించాలని ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గురువారం విజయవాడ నుండి కమిషనర్, డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు డి ఎల్ పి ఓ లు ఎంపీడీవోలు మున్సిపల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నామని ఈ సందర్భంగా పలు విషయాలను తెలియజేశారని వాటిని తప్పకుండా ఆచరించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతను, మరుగుదొడ్లను పరిశీలించుట వాటిని ఐ ఎం



ఎం ఎస్, యాప్ ద్వారా అప్లోడ్ చేయవలసి ఉంటుందని ఆదేశాలు జారీ అయినట్లు తెలిపారు. అన్ మ్యాప్ స్కూల్స్ ఉన్నట్లయితే వాటిని సదరు స్కూల్ ప్రధానోపాధ్యాయులు చే మ్యాపింగ్ చేయించుకోవాలన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు ఇన్చార్జిలుగా ఉన్నవారు కూడా అన్ని పాఠశాలలను విజిట్ చేయవలసి ఉంటుందని ఎవరికీ ఎలాంటి మినహాయింపు లేదని ఎవరైనా సెలవు పై వెళ్లవలసిన వస్తే ఎంపీడీవో తో ,మున్సిపల్ కమిషనర్ గాని సూచనలతో మరొకరికి ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పి, వారు విజిట్ చేసే విధంగా చూడాలని తెలిపారు. సమాచారం సరిగ్గా ఇవ్వకుండా విధులకు హాజరు కాకపోతే వారి పై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వెంగళమ్మ చెరువు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. అదేవిధంగా చెర్లోపల్లి గ్రామంలోని చెత్తతో సంపద సృష్టి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో శుభ్రత పరిశుభ్రతపై అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తచెరువులో వ్యక్తి అనుమానాస్పద మృతి

## – కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ : కొత్తచెరువు తహసిల్దార్ కార్యాలయం సమీపంలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందాడు. వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని వద్ద ఉన్న ఆధారాల ప్రకారం మండలంలోని మీర్జాపురం గ్రామానికి చెందిన గంగాద్రిగా గుర్తించి



మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మూడు రోజుల కిందట మృతి చెంది ఉంటాడని పోలీసుల అనుమానిస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు వృత్తికి గల కారణాలపై భిన్న కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

# వైయస్ జగన్‌ను కలిసిన నేతలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లి లో మండల వైఎస్ ఆర్సీపీ నాయకులు ఏనుగొండ దశరథ రామయ్య నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, మళ్లీ పార్టీకి పూర్వ వైభవం కోసం పనిచేయాలని మాజి సీఎం జగన్ ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని వైసిపి



ప్రస్తుత పరిస్థితి గురించి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి వివరించినట్లు దశరథ నాయుడు తెలిపారు.

# సర్వజన ఆస్పత్రి వద్ద అన్నదానం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు మా తమ్ముడు ఆర్. శ్రీనివాసులు వారి సతీమణి శ్రీమతి శ్రీలక్ష్మి, కుమారుడు చిరంజీవి కళ్యాణ్ చరణ్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ



అన్న ప్రసాద కార్యక్రమానికి డిజీఎం హుబ్లీ ఎయిర్పోర్ట్ ఆర్ శ్రీనివాస్ సహకరించారన్నారు. దాదాపు 200 మందికి అన్నదానం చేయడము ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఇంజనీర్ పురుషోత్తం మురళీకృష్ణ, కవీన్ ఆదిత్య, సుబ్రహ్మణ్యం, ఓబులపతి, కిష్టప్ప, నల్లప్ప, మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# 14న ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం ఈనెల 14వ తేదీన ఉదయం 10–30గంటలకు స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో నిర్వహిస్తున్నట్లు ఏ పి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కేశవరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి.ఆవులశేఖర్, ఉప ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకటరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారు అన్నారు. జిల్లా ఆఫీస్ బేరర్స్ జిల్లా కార్యవర్గసభ్యులు,జిల్లా లో రాప్తాడు, సింగనమల, తాడిపత్రి, కళ్యాణదుర్గం, ఉరవకొండ, రాయదుర్గం, గుంతకల్ వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# పరిశుభ్రత పాటిస్తే అనారోగ్యం దూరం – సీహెచ్‌వో

నల్లచెరువు, మేజర్ న్యూస్ :ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలును పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనారోగ్యం బారిన పడరని సీహెచ్ వో రామచంద్రా రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మోడల్ స్కూల్ లో పరిస రాలను తమ సిబ్బంది తో కలిసి పరిశీలిం చారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య సలహాలు, సూచనలు వివరించారు. విద్యార్థినులు ఆహారం తినే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సైతం వివరించారు. అనారోగ్యం బారిన పడితే వెంటనే అరోగ్య కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్పీ హరిత, ఏఎన్ఎం భాగ్యమ్మ, హెల్త్ అసిస్టెంట్ సూర్య నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆశా కార్యకర్త ప్రభావతి పాల్గొన్నారు.



# కొనసాగుతున్న నర్సుల నిరసన

**– ఆసుపత్రి నుంచి సప్తగిరి సర్కిల్ వరకు భారీ ర్యాలీ**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : స్టాఫ్ నర్స్ చేస్తున్న నిరసన నాలుగవ రోజు కొనసాగింది. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుంచి సప్తగిరి సర్కిల్ వరకు స్టాఫ్ నర్స్ లు తమ నిరసనను వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 115 జీవో నెంబర్ ను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇష్టానుసారంగా తమను ఇబ్బందులకు గురి చేస్తోందని తమకు వెంటనే రెగ్యులరైజ్ చేయాలంటూ డిమాండ్ చేశారు. తమను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించేంతవరకు తమ నిరసన కొనసాగుతుందని వారు హెచ్చరించారు. ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు తమకు న్యాయం చేస్తామని చెప్పి నేడు తమకు తీవ్ర అన్యాయం చేసే విధంగా 115 జీవోను తీసుకువచ్చారన్నారు. ఇచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులలో అనేకమంది స్టాఫ్ నర్సులుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. తమను తమ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరికాదని హెచ్చరించారు. తమకు న్యాయం చేయకపోతే




తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు. అనంతరం సప్తగిరి సర్కిల్ కు చేరుకొని సర్కిల్ లో మానవహారం నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు శ్రీదేవి మణికంఠ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం శూన్యం – ఎమ్మెల్యే రాజు

మడకశిర, మేజర్ న్యూస్‌బీ గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం లో అభివృద్ధి,సంక్షేమం లేక ప్రజలు రోడ్డున పడ్డారనీ స్థానిక ఎమ్మెల్యే రాజు గత వైసిపి ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.స్థానిక పట్టణం లోని ఆర్ అండ్ బీ వసతి గృహం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విజయవాడ వరద బాధితులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందడమే లక్ష్యంగా పనిచేస్తుంటే, జగన్ ఓర్వలేక ప్రస్తుత ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన తెలిపారు .కనీసం వరద బాధితులకు జగన్ అన్నం పాకెట్ లను ఇచ్చిన పాపాన పోలేదని ఆయన పేర్కొన్నారు.ప్రజల సమస్యలను చెప్పుకునే పార్టీ కార్యాలయాలను కూడా వదలకుండా దేవాలయం లాంటి పార్టీ కార్యాలయాలను ధ్వంసం చేసింది నువ్వు కాదా అని జగన్ ఆయన ను ప్రశ్నించారు.గత వైసిపి పాలనలో ఫ్యాక్షనిస్ట్ రాజకీయాలతో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని ఆయన తెలిపారు .గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రం అప్పుల పాలు చేయడమే కాకుండా ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇవ్వలేని పరిస్థితి గత పాలనలో ఉందని ఆయన ఎద్దేవా చేశారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి సక్రమంగా ఒకటవ తేదీన పింఛన్లను పంపిణీ చేయడమే కాకుండా ఉద్యోగులకు జీతాలను సకాలంలో చెల్లిస్తోందని ఎమ్మెల్యే రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండు మల,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన ఐటీ విభాగం నాయకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వైఎస్సార్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు గా ఎన్నికయిన సందర్భంగా వైఎస్సార్సీపి ఐటీ విభాగం నాయకులు గురువారం కలిసి అనంతపురంలో అభినంద నలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు



వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అనంతపురం జిల్లా రాజకీయాలపై చెరగని ముద్ర వేసిన అనంత వెంకటరామిరెడ్డి కి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం వలన జిల్లాలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. అన్ని వర్గాలను కలుపుకొనిపోయి ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం పై కార్యక్రమాలు జిల్లా అధ్యక్షుడు అనంత ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తాం అన్నారు.అనంతపురం జిల్లాకు సాగునీరు పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు శ్రావణ్ రెడ్డి,రాంభూపాల్ రెడ్డి నరసింహ సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విష్ణు ఆసియా టాలెంట్ అవార్డు 2024కు ఎంపిక..

### పురాతన నాణాల సేకరణకు అవార్డు ప్రదానం




యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం యాడికి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న విష్ణు భగవాన్ మరోవైపు నానాలు సేకరించడంలో సిద్ధహ స్తుడు. దాదాపు 5వేలకు పైగా నాణెములు సేకరించినం దుకుగాను మలేషియాకు చెందిన ఈవెంట్ డైరెక్టర్ థామస్ ఇస్సా క్ విష్ణు భగవాన్ ను ఆసియా టాలెంటెడ్ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో ఈ అవార్డు అందుకున్న విష్ణు భగవాన్ రికార్డు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.



















